జానపద కళలకు పునరుజ్జీవం



భువనగిరిలో జానపద జాతరను ప్రారంభిస్తున్న జేసీ రవినాయక్


- భువనగిరిలో జానపద జాతరను ప్రారంభించిన జేసీ రవినాయక్
- కళారూపాలతోనే ప్రభుత్వ పథకాల ప్రచారం
- ఆకట్టుకున్న ర్యాలీ, కళా ప్రదర్శనలు

వివరాలు 20 లో...

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

యాదాద్రి భువనగిరి

బుధవారం ● 30 ఆగస్టు 2017

సాగు చేస్తేనే... సాయం..



- వ్యవసాయ యోగ్యంకాని, వివాద భూములకు వర్తించదు...
- సమన్వయ సమితులే కీలకం
- సెప్టెంబర్ 9లోగా ఏర్పాటుకు సన్నాహాలు
- రైతులకు పెట్టుబడి పథకానికి ప్రభుత్వ మార్గదర్శకాలు
- కౌలు రైతులకు లభించని చోటు..



వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు అందించనున్న రూ.4 వేల పెట్టుబడి సాయం పథకానికి అమలుకు రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను రూపొందించింది. సాగు చేసే భూమికే సాయమందిచాలని నిర్ణయించింది. వ్యవసాయ యోగ్యంకాని, వ్యవసాయేతర, వివాదాల్లోగల భూములకు సాయం అందించబోమని స్పష్టం చేసింది. ఈ పథకంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులు కీలకంగా మారనున్నాయి. అయితే వ్యవసాయమే జీవనాధారంగా బతుకులు వెళ్లదీస్తున్న కౌలు రైతులకు ఈ పథకంలోనూ చోటు దక్కలేదు.

(ఆంధ్రజ్యోతి - యాదాద్రి)

వివరాలు 8 లో...

దోపిడీ రాజ్యం నిరంకుశ పాలన..

- తెలంగాణ కోసం పోరాడింది ఇందుకోసమేనా..?!
- సామాజిక తెలంగాణ సాధనే ధ్యేయంగా ఐక్య పోరాటం
- భువనగిరిలో టీ-మాస్ ఫోరం ఆవిర్భావ సభలో సీపీఎం కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

20





భువనగిరిలో టీ-మాస్ ర్యాలీ, ఆవిర్భావ సభలో మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని

గ్రామాలను పట్టణాలుగా మార్చడమే రూర్బన్ మిషన్ ధ్యేయం



2లో...

- కలెక్టర్ అనితారామచంద్రన్, ఎమ్మెల్యే కూసుకుంట్ల
- ప్రజాప్రతినిధులు, అధికారులకు అవగాహన సదస్సు

ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక



- చీరల పంపిణీకి ముమ్మర ఏర్పాట్లు
- జిల్లాలో 2.40 లక్షల మంది మహిళలకు పండుగ చీరలు
- చేనేత, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో పంపిణీకి ఏర్పాట్లు

6

జ్ఞాన భాండాగారం ఈ తెలుగు వికీపీడియా







వికీపీడియా
స్వేచ్ఛా విజ్ఞాన సర్వస్వము

మోత్కూరు: ఇంటర్నెట్‌లో సెర్చ్ చేసినప్పుడు వికీపీడియా నుంచి మనకు కావాల్సిన సమాచారం లభిస్తుంది. మోత్కూరు మండల కేంద్రానికి చెందిన వంగరి ప్రణయ్‌రాజ్ తెలుగు వికీపీడియా ద్వారా తెలుగు భాషాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు. నాటక రంగంలో పీజీ పూర్తి చేసి, ఎంఫిల్ చేస్తున్న ప్రణయ్ తన పరిశోధనకు సంబంధించిన సమాచారం కోసం వికీపీడియాలో అన్వేషించారు. అది తెలుగులో లభ్యం కాకపోవడంతో తనలాగా మరొకరు ఈ అంశంలో ఇబ్బంది పడకూడదని వికీపీడియన్‌గా మారాడు. 2003 డిసెంబర్ 10న వెన్న నాగార్జున తెలుగు వికీపీడియా ప్రారంభించగా ఈయన 2013 మార్చి 8న అందులో చేరి వ్యాసాలు రాయడం ప్రారంభించారు. ప్రస్తుతం తెలుగు వికీపీడియాలో వ్యాసాలు రాస్తున్న 30 మంది చురుకైన వికీపీడియన్లలో తెలంగాణ ప్రాంతం నుంచి ప్రణయ్‌రాజ్ ప్రథమస్థానంలో ఉన్నారు.


నాటక రంగాల వ్యాసాలతో పాటు గ్రామాలు, వాటి చరిత్ర, సంస్కృతి, వ్యక్తులు, సినిమా తదితర అంశాలకు సంబంధించిన వ్యాసాలను తెలుగులో రాశారు. తెలంగాణకు సంబంధించిన సమాచారం వికీపీడియాలో చాలా తక్కువగా ఉండటంతో తెలంగాణ చరిత్ర, సంస్కృతి, వ్యక్తులకు సంబంధించిన వ్యాసాలను వికీపీడియాలో రాసేందుకు కృషి చేస్తున్నారు.

ఇప్పటి వరకు తెలుగు వికీపీడియాలో 700లకు పైగా తెలుగు వ్యాసాలు రాశాడు. తెలుగు భాషను మరిచిపోతున్న నేటి తరానికి తెలుగు భాష ఆవశ్యకతను తెలిపి వీలైనంత ఎక్కువ సమాచారాన్ని ఇంటర్నెట్‌లో తెలుగులో పొందుపర్చడానికి కృషి చేస్తున్నారు.

100 రోజులు 100 వికీ వ్యాసాలు..

వంద రోజులు వంద వికీ వ్యాసాలు అన్న ఛాలెంజ్‌ను పూర్తి చేసిన ప్రణయ్ 365 రోజులు 365 వికీ వ్యాసాలు(వికీవత్సరం) అన్న ఛాలెంజ్‌ను పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. ఈ ఛాలెంజ్ పూర్తయితే వికీవత్సరం పూర్తి చేసిన మొదటి వికీపీడియన్‌గా ప్రపంచ రికార్డు సాధించనున్నారు.

2014లో విజయవాడలో జరిగి న వికీ దశాబ్ది ఉత్సవాలు, 2015 తిరుపతిలో జరిగిన 11వ వార్షికోత్సవంలో ప్రధానకార్యదర్శిగా పని చేశాడు. 2016 జూన్‌లో ఇటలీలో జరిగిన వికీమేనియా-2016లో తెలుగు వికీపీడియా తరపున పాల్గొన్నాడు. 2016 ఆగస్టులో ఛండీగడ్‌లో జరిగిన వికీ మీడియా ఇండియా కాన్ఫరెన్స్-16లో తెలుగు వికీపీడియా తరపున పాల్గొన్నాడు. పంజాబ్ ఎడిటథాన్ పోటీలో తెలుగు వికీపీడియా విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు.



నందిని సిదారెడ్డి నుంచి పురస్కారం అందుకుంటున్న అరవిందరాయుడు (ఫైల్)

కవితారవిందుడు

● ఒకవైపు విద్యాబోధన.. మరో వైపు కవితారాధన ● దేవినేని అరవిందరాయుడు

మోత్కూరు: కవితలు రాయలంటే భాష మీద పట్టు.. సమస్యల మీద సంపూర్ణ అవగాహన ఉండాలి. సామాజిక స్పృహ ఉండాలి. పదాలను నేర్పుగా ప్రయోగించగలిగే చాతుర్యం ఉండాలి. మోత్కూరు పట్టణానికి చెందిన ఉపాధ్యాయుడు దేవినేని అరవిందరాయుడు ఓవైపు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూనే మరోవైపు కవితా వ్యాసంగం ద్వారా తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు. తెలుగు భాషా మాధుర్యం ఉట్టిపడేలా సన్మాన పత్రాలు రాయడంలో ఈయన దిట్ట. ఇప్పటి వరకు సుమారు 150 సన్మాన పత్రాలు రాశారు. విద్యార్థుల్లోనూ కవితాసక్తిని పెంపొందిస్తున్నారు. మోత్కూరులోని శ్రీ రామలింగేశ్వరస్వామి పేరుతో ఆయన వివిధ సమస్యలను ఉటంకిస్తూ మోత్కూరి రామలింగేశ్వర శతకం రాశారు. తెలుగు కవితా రూపకల్పనలో నూతన ప్రయోగాలు చేస్తూ 'అరవిందాలు' పేరుతో 365 ఏకవాక్య కవితలను రూపొందించారు. తెలుగు కవితా వైభవం వారు నిర్వహించిన పోటీల్లో పాల్గొని 100 కవితలు పఠించి 'సహస్రవాణి శత కవితా కోకిల' బిరుదును పొందారు.

100 కవితలు రాసి తెలుగు సారస్వత పరిషత్‌లో జరిగిన కార్యక్రమంలో నందిని సిదారెడ్డి నుంచి 'సహస్ర కవిమిత్ర' బిరుదు అందుకున్నారు. ఫేస్‌బుక్‌లో సభ్యుడిగా చేరి గోల్డెన్ థ్రెషోడ్ వారు నిర్వహించిన కవిసంగమం సిరీస్-31లో కవిత్వ పఠనం చేసి అరుదైన గౌరవం అందుకున్నారు. ప్రస్తుతం గుండాల మండలం పెద్దపడిశాల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న అరవిందరాయుడు మోత్కూరులో ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సంస్థ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు. ప్రస్తుతం ఆ సంస్థ అధ్యక్షుడిగా పని చేస్తూ తరచుగా కవితల పోటీలు నిర్వహిస్తూ తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్నారు.

'నూలుపై సబ్సిడీని వినియోగించుకోవాలి'

మోత్కూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూలుపై ఇస్తున్న సబ్సిడీని చేనేత కార్మికులు వినియోగించుకోవాలని నేషనల్ హ్యాండ్లూమ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్‌హెచ్‌డీసీ) అధికారులు రతన్‌కుమార్, పాండే కోరారు. మంగళవారం మోత్కూరు చేనేత సహకార సంఘం ఆవరణలో చేనేత కార్మికులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం యార్న్‌పై 10 శాతం సబ్సిడీ ఇస్తుందని, త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం మరో 40శాతం సబ్సిడీ ఇవ్వనుందని తెలిపారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ సందర్భంగా చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాశికంటి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ నూలుపై ప్రభుత్వం 10 శాతం సబ్సిడీ ఇచ్చి 5 శాతం జీఎస్టీ వసూలు చేస్తున్నందున చేనేత కార్మికులకు పెద్దగా ప్రమోజనముండదని వారి దృష్టికి తీసుకెళ్లారు. చేనేత కార్మికులకు గ్రూపుగా కాకుండా వ్యక్తిగతంగా కూడా యార్న్‌పై సబ్సిడీ ఇవ్వాలన్నారు. జీఎస్టీ రద్దు చేయాలని కోరారు. మార్కెట్లో కొత్త కొత్త డిజైన్లు రావడం, చేనేత కార్మికులు మాస్టర్ వీవర్ల వద్ద కొత్త డిజైన్ల వస్త్రాలు నేయడం ద్వారా కొంత లబ్ధి మినహా ప్రభుత్వ పథకాల ద్వారా కార్మికులకు ఎలాంటి ప్రయోజనం చేకూరడంలేదన్నారు.సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని కోరారు. సమావేశంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్ది రాములు, దుడుక ఉప్పలయ్య, కొక్కుల సత్యనారాయణ, మేనేజర్ వేముల నర్సయ్య, సీడీ పరమేశ్వర్, దోర్ర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ రికార్డులు సక్రమంగా రాయాలి

అడ్డగూడూరు: భూసమస్యలు లేకుండా భూసమగ్ర సర్వే కోసం రికార్డులు సక్రమంగా పూర్తి చేయాలని యాదాద్రిభువనగిరి జిల్లా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ డి.శివాజీ కోరారు. మంగళవారం తహసీల్దార్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. త్వరలో చినపడిశాల గ్రామాన్ని 'ఎర్రర్‌ఫ్రీ' గ్రామంగా చేస్తామన్నారు. ఎమ్మార్వో జ్యోతి, వీఆర్వోలు ఆయన వెంట ఉన్నారు.

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గిడ్డంగుల చైర్మన్

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండల కేంద్రంలో టీఆర్‌ఎస్ నాయకుడు బాలెంల బాబూరావు తల్లి మరియమ్మ సోమవారం అనారోగ్యంతో మృతిచెందడంతో మంగళవారం రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ మందుల సామేల్ ఆమె భౌతికకాయంపై పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర నాయకుడు కల్వల ప్రకాశ్‌రాయుడు, మండల నాయకులు చౌగోని సత్యంగౌడ్ తదితరులు ఆయన వెంట ఉన్నారు.

ధర్మారం చెరువుకట్టపై పెరిగిన కంపచెట్లు తొలగించాలి

అడ్డగూడూరు: మండలంలోని ధర్మారం చెరువుకట్టకు ఇరువైపులా పెరిగిన కంపచెట్లు పెరిగి పొదలు అల్లుకున్నాయి. దీంతో కట్టపై నుంచి వ్యవసాయబావుల వద్దకు రైతులు, కూలీలు వెళ్లలేక ఇబ్బంది పడుతున్నారు. పశువులు కూడా వెళ్లలేకపోతున్నాయి. ఈ కంప చెట్లను తొలగించి తమ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

గ్రామాలను పట్టణాలుగా మార్చడమే
రూర్బన్ మిషన్ ధ్యేయం



సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

చౌటుప్పల్ : గ్రామాలను పట్టణ ప్రాంతలుగా తీర్చిదిద్దడమే శ్యాంప్రసాద్ ముఖర్జి రూర్బన్ మిషన్ ధ్యేయమని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండలం పరిషత్ కార్యాలయంలో మంగళవారం సాయంత్రం శ్యాంప్రసాద్ రూర్బన్ మిషన్, క్లస్టర్ డెవల ప్‌మెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్‌పై ప్రజాప్రతినిధులు,అధికారులకు అవగాహన సదస్సు నిర్వ హించారు. సీఆర్‌డీ జాయింట్ కమిషనర్ ఆశాపథకం యొక్క, ఉద్దేశ్యాలు, లక్ష్యాలు వాటి అమ లు తీరు గురించి వివరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌తో చర్చించి అన్ని అర్హతులు ఉన్న చౌటుప్పల్ మండలాన్ని ఈ పథకం క్రింద ఎంపిక చేసినట్లు తెలిపారు. ఈ పథకం కింద వంద కోట్లనిధులను ఖర్చుచేయడంలో భాగంగా రూ.30కోట్లు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వివిధ అభివృద్ధి సంక్షేమ కార్య్రకమాల కింద మండలంలో రూ.70కోట్ల ఖర్చును వెల్లడించేందుకు ఆధికారులు కార్యాచరణ రూపొందించలని కోరారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలకు సంబంధించి.. 15అంశలతో కూడిన సమగ్ర నివేదికను గ్రామ పంచాయతీలు రూపొందిచాలని, అన్ని పంచాయతీలకు ఈ పథకం ద్వారా తగినప్రాధాన్యం కల్పించడం జరుగు తుందన్నారు. కలెక్టర్ అనితారామచంద్రం మాట్లాడుతూ ఈపథకం కింద చౌటుప్పల్ మండలం ఎంపికవడం సంతోషకరమన్నారు. గ్రామజ్యోతి పథకంతోపాటు వివిధ పథకాలకు సంబంధించి.. గ్రామపంచాయతీల వారీగా ఇప్పటికే కొంత సమచారం అధికార యంత్రం దగ్గర ఉందన్నారు. తాజాగా మరోసారి సర్వే చేసి సమగ్ర సమాచారన్నిసేకరించాలని ఆదేశించారు. సెప్టెంబర్15నాటికి అన్ని గ్రామ పంచాయతీలు, శాఖలవారీగా ప్రణాళికలు రూపొందించి.. ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా కృషి చేయాలని అమె కోరారు.

అనంతరం సీఆర్‌డీ జాయింట్ కమిషనర్ ఆశ మాట్లాడుతూ ఈ పథకం కింద నీటి సరఫరా, బహిరంగ మలవిసర్జ న నిర్మూలన, రోడ్ల ఏర్పాటు, పారిశుధ్యం, విద్యుత్‌సౌకర్యం. 'ఈ'పంచాయతీ లాంటి 15 రకాల అంశాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో వెంకట్‌రావు, ఎంపీపీ చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, ఆర్‌డీవో సూరజ్‌కుమార్, డీఎఫ్‌వో వెంకట్‌రెడ్డి, డీఎంహెచ్‌వో సాంబశివరావు, డీఈవో రోహిణి, ఐసీడీసీ పీడీ శారద, ఎంపీడీవో రజిత, తహసీల్దార్ షేక్ ఆహ్మద్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

టీయూడబ్ల్యూజే మండల కమిటీ ఎన్నిక

మోత్కూరు: టీయూడబ్ల్యూజే(ఐజేయూ) మోత్కూరు మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడిగా కె.నర్సిరెడ్డి, అధ్యక్షుడిగా ఎస్ఎన్.చారి, ప్రధానకార్యదర్శిగా ఎలిమినేటి జహంగీర్, ఉపాధ్యక్షులుగా ఎండి.షాకీర్, దబ్బెటి సోంబాబు, కోశాధికారిగా గుండు ప్రసాద్, సహాయ కార్యదర్శులుగా ఆకవరం శ్రీనివాస్, మాశెట్టి వెంకన్న, ప్రచార కార్యదర్శిగా బొడిగె శ్రీహరి, కార్యవర్గ సభ్యులుగా చేపూరి అనిల్, వారాల రాఖేష్, ఎం.ప్రదీప్‌శర్మ, కడారు నర్సింహారెడ్డి, గంట శ్రీనివాస్‌రెడ్డి, బిల్లపాటి మహేందర్‌రెడ్డి, బిల్లపాటి గోవర్ధన్‌రెడ్డి, కూరెళ్ల విష్ణు, సూరారం నర్సయ్య, ముశం శ్రీనివాస్, చామకూర శివకుమార్‌ను ఎన్నుకున్నారు.



టీయూడబ్ల్యూజే మోత్కూరు మండల కమిటీ సభ్యులు

ఎరువుల దొంగలు అరెస్టు...

● రూ. 4లక్షలు విలువ చేసే క్రిమి సంహారక మందు డబ్బాలు స్వాధీనం...

ఆలేరు: ఆలేరులోని ఎరువుల దుకాణంలో చోరీకి పాల్పడిన నలుగురు దొంగలను అరెస్టు చేసి పోలీసులు వారి నుంచి రూ.4లక్షల విలువ చేసే పురుగుల మందు డబ్బాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించి భువనగిరి డీసీపీ పాలకుర్తి యాదగిరి మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలిపిన వివరాలు ఇలా... వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏబీతండా, సోమారం తండాకు చెందిన దొంగల ముఠా సభ్యులు మాలోతు రాములు, భానోతు భాస్కర్, గుగులోతు రమేశ్, భానోతు సురేశ్, మాలోతు శంకర్, హర్యావత్ బాలు అనే నిందితులు ఈనెల 24న ఆలేరులోని మంతపురి రోడ్డు చౌరస్తాలో ఉన్న శ్రీలక్ష్మీనర్సింహ ఎరువుల దుకాణం వద్దకు నెంబర్ ప్లేట్ లేని ఆటోలో వచ్చారు. అందులో ఇద్దరు దొంగలు ఆటో దిగి షాపు వద్దకు రైతులులాగా వచ్చి షాపులో పని చేస్తున్న పల్లె శ్రీకాంత్‌తో మందులు కొనుగోలు చేస్తున్నట్టు మాట్లాడుతుండగా, మిగితా వ్యక్తులు షాపుకు అతి సమీపంలో ఉన్న ఎరువుల గోదాంకు వెళ్లి తెరిచి ఉన్న గోదాంలోకి వెళ్లి 8 కార్టన్ల లో ఉన్న యూపీఎల్ కంపెనీ పత్తి పురుగుల మందు డబ్బాలను ఆటోలో వేసుకుని పరారయ్యారు.

చోరీ విషయం తెలుసుకున్న యజమాని పడిగెల రాజేశ్వర్ వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. దాంతో ఎస్‌ఐ ఎం.నర్సింహులు సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలించి దొంగలను గుర్తించారు. యజమాని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. గుర్తించిన అనుమానితుల దొంగల ఫొటోలను షాపు యజమానికి, షాపులో పనిచేసే గుమస్తాకు చూపించారు.

కాగా ఈ చోరీకి పాల్పడిన దొంగలు ఈనెల 28న తిరిగి అదే ఆటోలో ఎరువుల దుకాణం గోదాంకు రావడంతో గమనించిన షాపులో పనిచేసే గుమస్తా శ్రీకాంత్ వారిని గుర్తించి షాపు యజమానికి స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాడు. దాంతో ఎస్‌ఐ సంఘటన స్థలానికి చేరుకుని గోదాం ముందు ఉన్న నలుగురుతో పాటు వారు ఉపయోగించిన ఆటో ఏపీ 36ఎక్స్3243ను అదుపులోకి తీసుకుని స్టేషన్‌లో విచారించారు. ఎరువుల దుకాణంలో చోరీ చేసింది తామేనని ఒప్పుకున్నారు.


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ యాదగిరి, (ముసుగులో నిందితులు)

అయితే చోరీ చేసిన పురుగుల మందు డబ్బాలను వాటాలుగా పంచుకున్నట్టు దొంగలు విచారణలో తెలిపారు. అయితే ఇందులో భాస్కర్ అనే దొంగ తన వాటాకు వచ్చిన మందు డబ్బాలను నెక్కొండలోని ఇమ్మడి శ్రీనివాస్ అనే ఎరువుల వ్యాపారికి విక్రయించుకోగా మిగితా వారు ఆ మందు డబ్బాలను వారి వారి ఇండ్లలోనే భద్రపరుచుకున్నారు. పూర్తి సమాచారం తెలుసుకున్న పోలీసులు వారి నుంచి చోరీ చేసిన పత్తి పురుగుల మందు డబ్బాలను చోరీకి 8మంది పాల్పడగా పోలీసులు రాములు, భాస్కర్, రమేశ్, సురేశ్ అనే దొంగలను అరెస్టు చేయగా శంకర్, బాలు అనే ఇద్దరు దొంగలు పరా రిలో ఉన్నట్టు డీసీపీ యాదగిరి వివరించారు. వీరంతా గతంలో నేరస్తులేనని చెప్పారు. కరీంనగర్ హుస్సేనాబాద్, బట్వాడా, హన్మకొండ, వరంగల్ పీస్ పరిధిలోని పలు గ్రామాలలో చోరీలు చేసినట్లు కేసులు ఉన్నాయని తెలిపారు. ఈచోరీ కేసును చేదించి అసలు దొంగలను గుర్తించి అరెస్టు చేయడంతో పాటు చోరీ సొత్తు స్వాధీన పరుచుకున్న భువనగిరి ఏసీపీ, యాదగిరిగుట్ట సీఐ, ఆలేరు ఎస్‌ఐలను డీసీపీ అభినందిస్తూ రివార్డు ప్రకటించారు. ఆలేరు మెయిన్ రోడ్డుపై ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు చోరీల గుర్తింపునకు ఎంతో దోహదపడుతున్నాయని ఆయన ఈసందర్భంగా చెప్పారు. అరెస్టు చేసిన దొంగలను స్థానిక జూనియర్ సివిల్ కోర్టులో హాజరు పరిచినట్టు తెలిపారు. సమావేశంలో భువనగిరి జోన్ ఏసీపీ మోహన్‌రెడ్డి, యాదగిరిగుట్ట సీఐ ఆంజనేయులు, ఎస్‌ఐ ఎం.నర్సింహులు, హెడ్ కానిస్టేబుల్ జోజి, కానిస్టేబుళ్లు రవి, సైదులు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గ్రామాల్లో కమ్యూనిటీ సీసీకెమెరాలు ఏర్పాటు చేయాలి...

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని గ్రామాల్లో జరిగే నేరాలు, చోరీల గుర్తింపు కోసం ప్రజలు కమ్యూనిటీ సీపీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఏసీపీ యాదగిరి కోరారు. మంగళవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఈ కెమెరాల ఏర్పాటు వల్ల నేరాలకు సంబంధించిన పూర్తి ఆధారాలు లభ్యమవుతాయని చెప్పారు.

ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

మోత్కూరు: మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లోని అన్ని గ్రామాల్లో ప్రతి కుటుంబం మరుగుదొడ్డి నిర్మించుకుని వినియోగించేలా ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మోత్కూరు మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేంద్రనాథ్ కోరారు. మంగళవారం స్వచ్ఛభారత్, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంపై మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఆరుబయట మలవిసర్జన చేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారి రోగాలు వస్తాయన్నారు. అక్టోబర్ 2లోగా ఓడీ ఎఫ్ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు స్వచ్ఛభారత్ మిషన్ కింద మండలానికి ఆరు గ్రామాల చొప్పున మోత్కూరు, అడ్డగూడూరు మండలాల్లో 12 గ్రామాలను ఎంపిక చేశారన్నారు. అక్టోబర్ 2లోగా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఎంపీపీ ఓర్సు లక్ష్మీ మాట్లాడుతూ పారిశుధ్య కార్యక్ర మాలు చురుకుగా నిర్వహించడంలో ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం ఇటీవల జిల్లాస్థాయి ఉత్తమ అవార్డులు అందుకున్న ఎంపీ డీవో కె.వెంకటనర్సయ్య, తహసీల్దార్ జి.దశరథ, ఏపీవో కరుణాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి శంకర్‌ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. సమావేశంలో జడ్పీటీసీ చింతల వరలక్ష్మీ, ఎంపీడీవో కె.వెంకట నర్సయ్య, తహసీల్దార్ జి.దశ రథ, ఎంఈవో మన్నె అంజయ్య పాల్గొన్నారు.

కేంద్రీయ విశ్వవిద్యాలయం ఏర్పాటుపై హర్షం

మోత్కూరు: యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో కేంద్రీయ విశ్వ విద్యాలయం ఏర్పాటు చేయడంపై ఓయూ జేఏసీ చైర్మన్ మర్రి అనిల్‌కుమార్, ఎంపీటీసీ జంగ శ్రీనివాస్, గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ కోమటి మత్స్యగిరి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ కేంద్రీయ విశ్వ విద్యాలయం ఏర్పాటుకు విశేష కృషి చేసిన భువనగిరి ఎంపీ బూర నర్సయ్యగౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట టీఆర్‌ఎస్ యూత్ రాష్ట్ర కార్యదర్శి కందుల విక్రాంత్, నాయకులు సిహెచ్.వెంకన్న, సోమేష్, నర్సయ్య, బి.వెంకటేష్, శ్రీకాంత్, శివ, ఆనందం, శ్రీను, రమేష్, ప్రవీణ్ ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 36 మందికి జరిమానా

భువనగిరి క్రైం: వారం రోజులుగా నిర్వహించిన తనిఖీల్లో డ్రంకెన్ డ్రైవ్‌తో పట్టుబడ్డ 36 మందిని మంగళవారం కోర్టులో హాజరుపరిచినట్లు ట్రాఫిక్ ఎస్‌ఐ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఇందులో తొమ్మిది మందికి 24గంటల జైలు, రూ.2వేల జరిమానా, మిగతా ఇరవై ఏడు మందికి రూ. 2వేల చొప్పున కోర్టు జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు.

రెండు ఎక్సకవేటర్లు, టిప్పరు స్వాధీనం..

ఆలేరు: మండలంలోని కొలనుపాక వాగులో డబుల్‌బెడ్‌రూం ఇళ్ల పేరిట అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు టిప్పర్లు, ఒక జేసీబీని స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ ఎం. నర్సింహులు తెలిపారు. ముగ్గురు డ్రైవర్లపై కేసు నమోదు చేసినట్టు తెలిపారు. గత కొన్ని రోజులుగా ఈ వాహన డ్రైవర్లు వాగు నుంచి డబుల్‌బెడ్‌రూం ఇండ్లపేరిట ఇసుక తరలిస్తుండడంతో అనుమానం వచ్చిన గ్రామస్థులు కొందరు తమకు సమాచారం ఇవ్వడంతో వాహన డ్రైవర్లను అదుపులోకి తీసుకుని వాహనాలను పోలీసు స్టేషన్‌కు తరలించామని చెప్పారు.

'అమ్మ భాషే కమ్మదనం'

మోత్కూరు: మాతృభాష అయిన తెలుగులో ఉన్న కమ్మదనం మరే భాషలోనూ లేదని తెలుగు భాషా చైతన్య సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు కోమటి మత్స్యగిరి, మోత్కూరు ప్రజాభారతి ప్రధానకార్యదర్శి తొగిటి మనోహరాచారి అన్నారు. మంగళవారం జాతీయ తెలుగు భాషాదినోత్సవాన్ని పురస్కరిం చుకుని స్థానిక గ్రంథాలయ ఆవరణలో తెలుగు భాషా వైతాలికుడు, వ్యవహారిక భాషా ఉద్యమకారుడు గిడుగు రాంమూర్తిపంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు తెలుగు భాషా మాధుర్యాన్ని చాటిచెప్పే కవితలు చదివి వినిపించారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ చైర్మన్ మర్రి అనిల్ కుమార్, తెలుగు భాషా చైతన్య సమితి ప్రతినిధులు చాతరాశి వెంకన్న, బుంగ పట్ల ప్రభాకర్, చొల్లేటి సోమేష్, మన్నె పాండు, సిహెచ్.బాబుచారి, గుండు నర్సయ్య, సోలిపురం లక్ష్మీనర్సింహారెడ్డి, బుర్ర శ్రీనివాస్, పట్టూరి అంజయ్య పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాక నేడు

మోత్కూరు: మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలో గొర్రెలు పంపిణీ, అడ్డగూడూరులో పాడి గేదెలు పంపిణీ చేయడానికి బుధవారం తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ రానున్నారని టీఆర్‌ఎస్ రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొణతం యాకూబ్‌రెడ్డి తెలిపారు.

ప్రతి చిన్నారికి ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాలి

తుర్కపల్లి: తొమ్మిది నెలలనుంచి 15 ఏళ్లలోపు ప్రతి చిన్నారికి మీజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్ వేయించాలని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రారెడ్డి కోరారు. మండలంలోని రుస్తాపూర్ గ్రామంలో మంగళవారం మీజిల్స్ రుబెల్లా టీకాలు వేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ మారగోని రమాదేవి, ఎన్ లలిత, వేణుగోపాల్‌రెడ్డి, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండలకేంద్రంతోపాటు పిట్టలగూడెం గ్రామంలో పీహెచ్‌సీ సిబ్బంది మంగళవారం ఎంఆర్‌టీకాల శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రావన్‌కుమార్, దేవావర, సూపర్‌వైజర్ కృష్ణారెడ్డి, ధనమ్మ, కస్తూరి, అరుణ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

నవభారత్ నిర్మాణంలో...
భాగస్వామ్యం కావాలి

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత ● ఆలేరులో కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కుల పంపిణీ



కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేస్తున్న విప్ సునీత

ఆలేరు: కేంద్రం ప్రవేశపెట్టిన నవభారత్ నిర్మాణంలో విద్యావంతులైన ప్రతి ఒక్కరూ భాగస్వామ్యంకావాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరులో కేంద్ర ప్రభుత్వ సమాచార ప్రసార మంత్రిత్వశాఖ క్షేత్ర ప్రచార విభాగం "నవభారత్ నిర్మాణం"పై విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. భారతపౌరులమైన మనమంతా దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలన్నారు. ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వం స్వచ్ఛభారత్ ద్వారా రూ.12వేలు అందిస్తుందన్నారు. ప్రతి మనిషికి సంకల్పం ఉండాలని, అది ఉంటే ఏదైనా సాధించవచ్చునన్నారు. జేసీ రవినాయక్ మాట్లాడుతూ భారత్‌ను అవినీతిరహిత దేశంగా రూపొందించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని కోరారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు, పటేల్‌గూడేనికి చెందిన కొండం నర్సింహారెడ్డిని సన్మానించడంతోపాటు కళాశాల, హైస్కూల్‌స్థాయిలో నిర్వహించిన పలు పోటీల విజేతలకు బహుమతి ప్రదానం చేశారు. నవభారత్ నిర్మాణ కార్యక్రమం క్షేత్ర ప్రచార అధికారి కోటేశ్వర్ రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో భూపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ సుమలత, వైస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి, ఎంపీపీలు కె.అనసూయ, భాగ్యశ్రీ, జడ్పీటీసీలు బొట్ల పరమేశ్వర్, రామకృష్ణారెడ్డి, సీడీపీవో చంద్రకళ, సర్పంచ్ దాసి సంతోష్, ఎంపీటీసీలు మురళి, రవి, ఆనందం, కావ్యశ్రీ, శ్రీనివాస్, ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్, విజయకుమారి, ఎంఈవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

ఆలేరు, మోటకొండూర్, ఆత్మకూర్(ఎం)మండలాలకు చెందిన 82మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే సునీతా మహేందర్‌రెడ్డి కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీచేశారు. అలాగే రైతులకు సాదాబైనామా ధ్రువీకరణ పత్రాలు, పట్టాదారు పాస్‌పుస్తకాలు, యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు.

'సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి'

మోటకొండూర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడు మధుసుధన్ డిమాండ్ చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన పీఆర్‌టీయూ ముఖ్య కార్యకర్తలతో సమావేశంలో ఆయన మాట్లాడారు. సెప్టెంబర్ 1న ఎంఈవో కార్యాలయం ఎదుట నిర్వహించే ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధ్యాయులంతా హాజరుకావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మహదేవరెడ్డి, వెంకటేశ్వర్లు, సుదర్శన్‌రెడ్డి, వినోద్‌కుమార్, ఆగయ్య, శ్రీనివాస్, రాణి, తిరుపతిరెడ్డి, జ్యోతి పాల్గొన్నారు.

దండాలయ్యా.. ఉండ్రాల్లయ్యా..!

యాదాద్రి రూరల్: పట్టణంలోని గాంధీనగర్‌లో శాంతి యూత్ అసోసియేన్ ఆధ్వర్యంలో మంగళవారం ఐదోరోజు గణపతి పూజలు ఘనంగా నిర్వహించారు. విఘ్నేశ్వరుడిని కొలుస్తూ అర్చకులు వేదమంత్రాలతో పూజలు చేపట్టారు. దాత వేముల ఆంజనేయులు పూజలలో పాల్గొని అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో దేవస్థాన ఉద్యోగుల ఫోరం అధ్యక్షుడు గజ్వేల్ రమేశ్, సూదగాని గోపాల్, శంకర్‌నాయక్, మేడి శివకుమార్ పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలకేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో శ్రీరాఘవేంద్ర ఆటో యూనియన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దాత కల్లూరి ప్రభాకర్‌రెడ్డి సహకారంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని తహసీల్దార్ నాగలక్ష్మీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ వెంకట్‌రెడ్డి, యూనియన్ అధ్యక్షుడు గుండెబోయిన రమేశ్, ఉపాధ్యక్షుడు పిడుగు లక్ష్మయ్య, బోయిని వెంకటేశం, నరహరి, బలరాం, రాజు పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

గుట్టలో మండల స్థాయి క్రీడలు ప్రారంభం



విద్యార్థి నృత్య ప్రదర్శన, కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న సర్పంచ్

యాదాద్రి రూరల్: పట్టణంలోని పాత స్కూల్ మైదానంలో (ఎస్‌జీఎఫ్‌ఐ) స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అండర్-17 ఖో-ఖో, కబడ్డీ మండల స్థాయి పోటీలను మంగళవారం జడ్పీటీసీ కర్రె కమలమ్మ, సర్పంచ్ బూడిద స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎంఈవో వనం రాజారాములు, ఎంపీటీసీలు సీస కృష్ణగౌడ్, బీర్ల అయిలయ్య, గుండ్లపల్లి శతృఘ్న, కైరంకొండ వినోద్, కాటబత్తిని ఆంజనేయులు, శ్రీధర్, చైతన్య, మిర్యాల దుర్గా ప్రసాద్, పీడీ సౌజన్య, పీఈటీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో పీఈటీలను నియమించాలి

యాదాద్రి రూరల్: దేశఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పే క్రీడాకారులు అన్ని క్రీడల్లో రాణించాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో పూర్తిస్థాయిలో పీఈటీలను నియమించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు, బీజేపీ రాష్ట్రనేత దొంతిరి శ్రీధర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం గుట్టలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడలలో గెలుపొందిన విజేతలకు ఏబీవీపీ ఆధ్వర్యంలో బహుమతులను వారు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసం, ఐక్యతాభావాన్ని పెంపొందిస్తాయని, గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ వెలికి తీయాలంటే ఉచితంగా శిక్షణ ఇవ్వాలని అన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి కపిల్, ఏబీవీపీ మండల కన్వీనర్ ఎరుకల చైతన్యగౌడ్, అశోక్‌తేజ, శ్యామ్, బాలరాజు, నాగరాజు, సాయి, ఆదర్శ్ పాల్గొన్నారు.

చేయుతనందించడం అభినందనీయం : డీఈవో

తుర్కపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేదవిద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలు ముందకు వచ్చి చేయుతనందించడం అభినందనీయమని డీఈవో ఆర్ రోహిణి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో భారత సేవాశ్రయ సంఘం ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ బోరెడ్డి జ్యోతి, భారత సేవాశ్రయ సంఘం సెక్రటరీ స్వామి, మునీశ్వరానంద, ఎంఈవో కృష్ణ, హెచ్‌ఎంలు శేషగిరిరావు, గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యాయులు పెసరు లింగారెడ్డి, సీహెచ్ నాగిరెడ్డి, శ్రీనివాస్, మర్రెడ్డి పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ16, సొరకాయ10, టమాట50, చిక్కుడు40, క్యాప్సికం40, మిర్చి(సన్న)30, మిర్చి(దొడ్డు)40, క్యారెట్54, క్యాబేజీ16, బెండ24, దొండ16, చామగడ్డ32, బీర30, కాకర30, ఆలుగడ్డ18, వంకాయ36, బీట్‌రూట్32, గోకర32, బీన్స్56, ఉల్లిగడ్డలు తెల్లవి-32, ఎర్రవి-28.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట
లక్ష్మి - నక్షత్రం

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి



తుర్కపల్లిలో మాట్లాడుతున్న వైస్ఎంపీపీ ఉమారాణి

యాదాద్రి రూరల్: యాదగిరిగుట్ట మండలంలోని అన్ని గ్రామాలు, పట్టణంలో స్వచ్ఛభారత్‌లో భాగంగా అక్టోబర్ 2కల్లా ప్రతీఇంటా మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని ఎంపీడీవో సాంబశిరావు అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో మండల, గ్రామస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కర్రె కమలమ్మ, ఈవోపీఆర్డీ నర్సయ్య, ఏపీవో శ్రీనివాస్, ఏపీఎం సుధాకర్, ప్రజాప్రతినిధులు, గ్రామ, అధికారులు పాల్గొన్నారు.

రాజాపేట: రాజపేట మండలంలోని దూదివెంకటాపూర్, పుట్టగూడెం, కొన్నెటిచెరువు గ్రామాల్లో అధికారులు మరుగుదొడ్ల నిర్మాణాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. అక్టోబర్ 2వరకు పూర్తి స్వచ్ఛ గ్రామంలా తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్యామకూర గోపాల్, లావణ్య, ఎంపీడీవో రేవతమ్మ, ఈవోఆర్డీ యాదగిరి పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలో స్పెషల్ డ్రైవ్ కింద తీసుకున్న గ్రామాలు 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణానికి కృషి చేయాలని వైస్‌ఎంపీపీ పలుగుల ఉమారాణి కోరారు. ఆమె మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీవో జలేందర్‌రెడ్డి, ఏపీఎం యాదగిరి, ఏపీవో రాములు, రాజశేఖర్ పాల్గొన్నారు.

కేంద్రీయ విద్యాలయం మంజూరుపై హర్షం

భువనగిరి రూరల్: భువనగిరికి కేంద్రీయ విద్యాలయం మంజూరుకు కృషిచేసిన ఎంపీ డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డికి టీఆర్ఎస్ నేతలు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం భువనగిరి రహదారి బంగ్లాలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో భువనగిరి పీఏసీఎస్ చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బీరు మల్లయ్య మాట్లాడారు. సమావేశంలో చందుపట్ల రాజేశ్వర్ రావు, జనగాం పాండు, అతికం లక్ష్మీనారాయణ గౌడ్, అబ్బగాని వెంకట్ రావు, సింగిరెడ్డి నర్సిరెడ్డి, చిందం మల్లికార్జున్, లాల్ నాయక్, శంకర్ గౌడ్ ఉన్నారు. అదేవిధంగా తుక్కాపురం, చీమలకొండూరు గ్రామాల్లో విద్యార్థులకు మిఠాయిలు పంపిణీచేశారు. కార్యక్రమంలో పుట్ట అరుణ, నల్లమాసు శారద, నల్లమాసు రాజు పాల్గొన్నారు.

వైద్య శిబిరాల ఏర్పాటు

అభినందనీయం

భువనగిరి రూరల్: మారుమూల గ్రామాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సర్పంచ్ పుట్ట అరుణ, ఎంపీటీసీ నల్లమాసు శారద గౌడ్ అన్నారు. మంగళవారం మండలంలోని తుక్కాపురం గ్రామంలో డాక్టర్ రంగారెడ్డి లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా 100మందికి కంటి పరీక్షలు జరిపి మందులు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ శివరాజ్, మల్లయ్య, ఇస్తారి, సత్తమ్మ పాల్గొన్నారు.



కంటి పరీక్షలు చేస్తున్న డాక్టర్

ఈ రహదారి.. డేంజర్

● రోడ్డంతా గోతులే..



రోడ్డు మధ్యలో ఏర్పడిన పెద్ద గుంత



గుంతలమయమైన రోడ్డు

బీబీనగర్: మండలంలోని చిన్నరావులపల్లి-రాఘవపురం పంచాయతీరాజ్ రోడ్డు ప్రయాణికులపాలిట అత్యంత ప్రమాదకరంగా మారింది. రోడ్డు మార్గంలోని కల్వర్టుమార్గంలో భారీ గోతులు పడి పొంచి ఉన్న ప్రమాదాన్ని హెచ్చరిస్తున్నాయి. రోజులు గడుస్తున్నా గోతులు పూడ్చకపోగా అక్కడ ఎలాంటి హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయలేదు. దీంతో ఎవరైనా ఆదమర్చి వాహనాలు నడిపితే ప్రమాదాల బారినపడి ప్రాణాలు పోయే ప్రమాదం అక్కడపొంచి ఉంది. పైగా దశాబ్ధాలకాలంగా ఈరోడ్డు ఎలాంటి మరమ్మతులకు నోచని కారణంగా రోడ్డు పొడవునా కంకరతేలి గుంతలు పడి మనుషులు కూడా నడిచి వెళ్లలేని దుస్థితికి చేరింది. దీనికారణంగా ఈ మార్గంలో నడిచే కోటి-పెద్దరావులపల్లి ఆర్టీసీ బస్సు మూడేళ్లక్రితమే రద్దయ్యింది. దీంతో ఇక్కడి గ్రామాల ప్రజలు ప్రయాణపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈమార్గంలో రాత్రింబవలు ద్విచక్ర వాహనదారులు నిత్యం ప్రయాణం చేస్తుంటారు. ఎవరైనా ఆదమరిచి వాహనాలు నడిపితే ఈగోతుల బారినపడే అవకాశముంది. ఏళ్ల తరబడి ఈ రోడ్డుకు మరమ్మతు చేపట్టకపోవడంతో అడుగడుగునా గుంతలుపడి వాహనదారులు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు పోగొట్టుకోగా అనేకమంది గాయాలపాలైన సంఘటనలు కోకొల్లలు. అయినప్పటికీ ఏళ్లు గడుస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని అనేకసార్లు ప్రజా ప్రతినిధులకు అధికారులకు మొరపెట్టుకుంటున్నా ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి రోడ్డుపైపడిన గుంతలు పూడ్చి రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఈఈని శిక్షించాలని ధర్నా

భువనగిరి రూరల్: నిర్మల్ జిల్లా అసిఫాబాద్ క్వాలిటీ కంట్రోల్ సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న ఏఈఈ దేవి శ్రీకాంత్ ఆత్మహత్యకు కారణమైన ఈఈ రఘువీరారెడ్డిని కఠినంగా శిక్షించాలని జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం డిమాండ్ చేసింది. మంగళవారం జిల్లా పీఆర్ ఈఈ కార్యాలయం ఎదుట పీఆర్ ఇంజనీర్లు నల్లబ్యాడ్జీలు ధరించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ రాజ్ జిల్లా నోడల్ అధికారి పి.జోగారెడ్డి, పీఆర్ ఇంజనీర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.రాజేందర్‌రెడ్డి మాట్లాడారు. కులం పేరుతో దూషించి అవమానించడం సరికాదని, అతని ఆత్మహత్యకు కారణమైన ఈఈని సస్పెండ్ చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమానికి టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందాడి ఉపేందర్‌రెడ్డి, తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు పీసీ వెంకటేశ్వర్లు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పైళ్ల జయప్రకాశ్‌రెడ్డి, దాసయ్య, రమేశ్, ఇంద్రసేనారెడ్డి, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

14వ రోజుకు సెర్ప్ ఉద్యోగుల సమ్మె

కలెక్టరేట్: తమ న్యాయమైన కోర్కెలు నెరవేర్చాలని డిమాండ్‌చేస్తూ సెర్ప్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం 14వ రోజుకు చేరింది. 14 రోజులుగా వివిధరూపాల్లో తమ నిరసన తెలియజేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందన్నారు. ప్రభుత్వం దిగి వచ్చి సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో స్వప్న, సంతోష్‌కుమార్, మహేశ్వరి, సురేశ్, రజిత, భాగ్యలక్ష్మీ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియో గ్రాఫర్ల మండల కార్యవర్గం

భువనగిరి రూరల్: భువనగిరి మండల ఫొటో, వీడియో గ్రాఫర్ల నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎనుకున్నారు. మండల అధ్యక్షుడిగా అంగడి ప్రభాకర్, ప్రధానకార్యదర్శిగా కాశపాక నరేశ్, కోశాధికారిగా ఎడ్ల రాంబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఓడీఎఫ్ మండలంగా తీర్చిదిద్దాలి : ఎంపీపీ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

భువనగిరి రూరల్: బహిరంగ మలమూత్ర విసర్జనరహిత మండలంగా తీర్చిదిద్దాలని, అందుకు ప్రతీఒక్కరు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎంపీపీ తోటకూరి వెంకటేశ్ యాదవ్ అన్నారు. మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులతో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ పారిశుధ్యంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ ఏడాది చివరికల్లా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో సంపూర్ణ మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఇన్‌చార్జి ఎంపీడీవో మగ్బుల్, ఈవోఆర్డీ రమాదేవి, డీఆర్‌డీఏ ఈజీఎస్ అధికారులు లింగయ్య, కృష్ణమూర్తి, పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీధర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నర్సింగ్ రావు పాల్గొన్నారు.

'విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి'

కలెక్టరేట్: తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్‌లో డీఆర్వో రావుల మహేందర్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాసం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించి ప్రభుత్వ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో హ్యాండ్లూమ్ బోర్డు నేషనల్ డైరెక్టర్ కర్నాటి ధనుంజయ్య, పోతం శెట్టి రవీందర్, శ్రీధర్ రెడ్డి, జగన్‌మోహన్ రెడ్డి, శత్రునాయక్, రామగౌడ్ పాల్గొన్నారు.

'కార్మికుల వేతనాలు పెంచాలి'

భువనగిరి టౌన్: భువనగిరి మునిసిపల్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు పెంచుతూ కౌన్సిల్ సమావేశం తీర్మాణం చేయాలని కోరుతూ టీఆర్ఎస్‌కెవీ ఆధ్వర్యంలో మంగళవారం కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

కనీసవేతనం రూ.12,500 ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో టీఆర్ఎస్‌కెవీ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు మందుల వెంకటయ్య, కంచనపల్లి నర్సింగ్‌రావు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 29-8-2017

గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ

ఇండేన్ ఆగస్టు16 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 16, సొరకాయ14, టమాట44, చిక్కుడు36, క్యాప్సికం34, గోకరకాయ22, మిర్చి (లావు)28, మిర్చి (సన్న)28, క్యారెట్40, క్యాబేజీ15, బిన్నీస్34, బెండకాయ20, దొండకాయ22, పొట్లకాయ16, చామగడ్డ28, కాకరకాయ20, బీరకాయ20, ఆలుగడ్డ16, ఉల్లిగడ్డ35, కీర18, ఉల్లిపొరక14, వంకాయ18.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి

ఓంకార్- నక్షత్రం
వసుంధర- ఫిదా
భద్రాద్రి - దర్శకుడు
కేజేఆర్- గౌతమ్‌నంద

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

● టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి

భువనగిరి రూరల్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మందాడి ఉపేందర్‌రెడ్డి అన్నారు. పాతపెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్దఎత్తున హాజరై నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీపీఎస్ పద్ధతి అమలుచేయడంతో కిందిస్థాయి ప్రభుత్వ ఉద్యోగి నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగివరకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక రహదారిబంగ్లానుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు నిర్వహించే నిరసన ర్యాలీని విజయవంతం చేయాలన్నారు. ముందుగా నిరసన కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కె వెంకట్‌రెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు పీసీ వెంకటేశ్వర్లు, సి.జగన్, నల్ల కృష్ణ, కె మోహన్‌రెడ్డి, పీవీ హరికిషన్ రావు, సునీల్, పి.రవీందర్ రెడ్డి, యాదయ్య, రాంమోహన్ రావు పాల్గొన్నారు.



ధర్నాలో పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

కలెక్టరేట్: ఉపాధ్యాయ ఉద్యోగులకు సీపీఎస్ విధానం రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతి పత్రం అందచేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో రఘువందన్, అంజన్‌కుమార్, సీహెచ్ సత్యనారాయణరెడ్డి, కుమార్, బొక్క వెంకట్‌రెడ్డి, ఖాలీమొద్దీన్, ఆర్ వీరస్వామి పాల్గొన్నారు.

1న భువనగిరికి

లక్ష్మణ్ యాత్ర

● బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

భువనగిరి టౌన్: తెలంగాణ విమోచన దినోత్సవం.. సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహించాలనే డిమాండ్‌తో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ చేపట్టిన యాత్ర సెప్టెంబర్ 1న భువనగిరికి రానున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు తెలిపారు. ఈమేరకు మంగళవారం భువనగిరిలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. యాత్ర 1వ తేదీ రాత్రి భువనగిరికి చేరుకుంటుందని, అనంతరంజరిగే బహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడతారని, 2 ఉదయం వరంగల్ జిల్లాకు యాత్ర బయలుదేరి వెళ్తుందని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యాంసుందర్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు వేముల అశోక్, జాతీయ హ్యాండ్లూం బోర్డుడైరెక్టర్ కర్నాటి ధనుంజయ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు పోతంశెట్టి రవీందర్, దాసరి మల్లేశం, దొంతూరి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

డీసీఈబీ పర్యవేక్షణలో ఇకనుంచి..

పరీక్షలు



● లక్ష మంది విద్యార్థుల పరీక్షలను పర్యవేక్షించనున్న బోర్డు

● ఉమ్మడి జిల్లా పూర్తిస్థాయిలో వేరుపడిన జిల్లా విద్యాశాఖ

(భువనగిరి టౌన్)

జిల్లా విద్యాశాఖలో కీలక పరిణామం చోటు చేసుకున్నది. జిల్లా ఏర్పాటు అనంతరం జిల్లా విద్యాశాఖ కార్యాలయం(డీఈవో) ప్రారంభమైనప్పటికీ పరీక్షల నిర్వహణ మాత్రం ఏడాదికాలంగా ఇన్‌చార్జీల పాలనలోనే కొనసాగుతోంది. దీంతో పరీక్షల నిర్వహణలో పలు ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈమేరకు ఇటీవలే డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు (డీసీఈబీ)ఏర్పాటు చేశారు. డీఈవో చైర్మన్‌గా వ్యవహరించే బోర్డులో 11మంది సభ్యులుగా ఉంటారు. నిబంధనల మేరకు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు కూడా కమిటీలో స్థానం కల్పించారు. జిల్లాలో సుమారు లక్షమంది విద్యార్థుల పరీక్షల నిర్వహణ బాధ్యత ఇకనుంచి డీసీఈబీదే.

డీసీఈబీ విధులు

విద్యాశాఖలో డీసీఈబీది కీలక పాత్ర. ప్రతీ విద్యా సంవత్సరం నిర్వహించే సంగ్రహణాత్మక మూల్యాంకనం (ఎస్ఏ) పరీక్షలను బోర్డు పర్యవేక్షిస్తుంది. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల పరీక్షలన్నీ డీసీఈబీ పర్యవేక్షణలోనే జరుగుతాయి. అయితే ప్రభుత్వ పాఠశాలల్లో 1నుంచి 10వ తరగతి వరకు, ప్రైవేట్ పాఠశాలలలో 6నుంచి 10వ తరగతి పరీక్షలు డీసీఈబీ ఆధ్వర్యంలో జరుగుతాయి. ప్రతీమూడు నెలలకు నిర్వహించే నిర్మాణాత్మక మూల్యాంకనం (ఎఫ్ఏ) పరీక్షలను మాత్రం పాఠశాల స్థాయిలోనే పర్యవేక్షిస్తారు. అలాగే డీసీఈబీకి అనుబంధంగా పరీక్షపేపర్ల తయారీ కమిటీలను కూడా నియమించారు. ఎస్ఏ పరీక్షలకు అవసరమైన ప్రశ్నాపత్రాలను కమిటీ సభ్యులు రహస్యంగా రూపొందించి ముద్రిస్తారు.

పరీక్షల నిర్వహణ సులభతరం

డీసీఈబీ ఏర్పాటుతో జిల్లాలో పరీక్షల నిర్వహణ సులభతరం కానున్నది. డీసీఈబీ ఏర్పాటు కాకముందు పరీక్షల నిర్వహణకు ఉమ్మడిజిల్లా అధికారులపై ఆధారపడాల్సి వచ్చేది. ఇకనుంచి ఆ ఇబ్బందులు తప్పనున్నాయి.

ఆర్.రోహిణి, డీఈవో, చైర్మన్ డీసీఈబీ

పరీక్షలు ఎప్పుడంటే..

ప్రతీ విద్యా సంవత్సరం రెండు ఎస్ఏ, నాలుగు ఎఫ్ఏ పరీక్షలు నిర్వహిస్తారు. సబ్జెక్ట్‌వారీగా ఏర్పాటు చేసిన అనుబంధ కమిటీలు తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో రూపొందించిన ప్రశ్నా పత్రాల ఆధా రంగా డీసీఈబీ పర్యవేక్షణలో ప్రభుత్వ, ప్రైవేట్‌పాఠశాలల్లో ఎస్ఏ పరీక్షలు నిర్వహిస్తారు. దసరా సెలవులకు అటుఇటుగా ఎస్ఏ-1, వేసవిసెలవులకు ముందుగా ఎస్ఏ-2 పరీక్షలను నిర్వహిస్తారు. ఇక పాఠశాల స్థాయిలోనే ప్రశ్నా పత్రాలను రూపొందించుకొని జూలైలో ఎఫ్ఏ-1, సెప్టెంబర్‌లో ఎఫ్ఏ-2, నవంబర్‌లో ఎఫ్ఏ-3, ఫిబ్రవరిలో ఎఫ్ఏ-4 పరీక్షలు నిర్వహిస్తారు.

జిల్లాలో సుమారు లక్ష మంది విద్యార్థులు

జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో కలిపి సుమారు లక్ష మంది విద్యార్థులున్నారు. అన్నిస్థాయిల ప్రభుత్వ పాఠశాలలు సుమారు 720పైగా ఉండగా వాటిలో సుమారు 57వేల మంది విద్యార్థులు ఉన్నారు. సుమారు 170 ప్రైవేట్ పాఠశాలలో 43వేల మందికి పైగా ఉన్నారు.

డీసీఈబీ కమిటీ

చైర్మన్: ఆర్.రోహిణి, డీఈవో

వైస్‌చైర్మన్: ఆర్ రోహిణి, డిప్యూటీ డీఈవో (అదనపు బాధ్యత)

కార్యదర్శి: డి.పాండునాయక్, హెచ్ఎం, జడ్పీహెచ్ఎస్ సింగారం, రాజాపేట మండలం

సహాయ కార్యదర్శి: జె.శ్రీనివాస్, స్కూల్ అసిస్టెంట్, జడ్పీహెచ్ఎస్ పహిల్వాన్‌పూర్, వలిగొండ మండలం.

సభ్యులు: ఆర్.కమలాకర్ (హెచ్ఎం, జడ్పీహెచ్ఎస్ కాచారం, యాదగిరిగుట్ట మండలం), డి.చంద్రశేఖర్, (హెచ్ఎం శ్రీవాణి ఎయిడెడ్ ఉన్నత పాఠశాల భువనగిరి), డి.బాలాజీ, మెరుగు మధు, (ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ ప్రతినిధులు), ఎస్.రాము, (ప్రిన్సిపల్, మైనార్టీ ఆశ్రమ పాఠశాల, వలిగొండ), మాధవి, (ప్రత్యేక అధికారి కేజీబీవీ, బొమ్మలరామారం), పి.విద్యాసాగర్, (ప్రిన్సిపల్, ఆశ్రమ పాఠశాల, జనంపల్లి బీబీనగర్ మండలం)

ఎక్స్ అఫీషియో సభ్యులు: పీ.విజయ రావు (ఎంఈవో, భువనగిరి), సీహెచ్ రంగ రాజన్ (ప్రధానోపాధ్యాయుడు జడ్పీహెచ్ఎస్ హన్మాపూర్, భువనగిరి మండలం)

రేషన్‌కార్డులున్న మహిళలందరికీ..

బతుకమ్మ కానుక

● చీరల పంపిణీకి ముమ్మర ఏర్పాట్లు ● జిల్లాలో 2.40 లక్షల మంది మహిళలకు పండుగ చీరలు

● చేనేత, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో పంపిణీకి ఏర్పాట్లు



(మోత్కూరు)

రంజాన్ సందర్భంగా ముస్లింలకు 'తోఫా'... క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులకు 'గిఫ్ట్'... ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగ సందర్భంగా హిందూ మహిళలకు చీరలు కానుకగా ఇవ్వనుంది. బతుకమ్మ చీరెల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నది. ఇందులో భాగంగా జిల్లాలో 2,40,602 మంది మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నారు. జిల్లాలో దండుమల్కాపురం టెక్స్‌టైల్ పార్కు, భువనగిరి శ్రీలక్ష్మీనర్సింహ డిగ్రీ కళాశాల, ఆలేరు మార్కెట్ గోదాం, మోత్కూరులో తహసీల్దార్ కార్యాలయంలో గోదాంలు ఏర్పాటు చేస్తున్నారు.

పేద మహిళలందరికీ..

ముస్లింలకు రంజాన్ సందర్భంగా, క్రైస్తవులకు క్రిస్మస్ సందర్భంగా దుస్తులు పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ పండుగకు హిందూ మహిళలకు చీరలుపంపిణీ చేయాలని తొలుత భావించింది. అయితే తెలంగాణలో దసరా పండుగను కులమతాలకతీతంగా జరుపుకుంటున్నందున తెల్లరేషన్‌కార్డు కలిగి ఉండి, 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికీ బతుకమ్మలు చీరలు పంపిణీ చేయనున్నారు.

చేనేత జౌళిశాఖ, రెవెన్యూశాఖల ఆధ్వర్యంలో..

రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ పండుగకు చీరెల పంపిణీకి ప్రభుత్వం నిబంధనలు ఖరారుచేసింది. జిల్లాలో రేషన్ షాపుల జాబితాల (కీరిజిస్టర్) ఆధారంగా లబ్ధిదారులను గుర్తించారు. తెల్లరేషన్‌కార్డుల్లో ఉన్న 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు చీర అందిస్తారు. లబ్ధిదారుగా గుర్తించబడిన మహిళలు ఏదైనా గుర్తింపు కార్డు చూపించి చీర తీసుకోవాల్సి ఉంటుంది.

గ్రామం యూనిట్‌గా..

గ్రామం యూనిట్‌గా తీసుకుని మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణీ చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. చీరలను రేషన్ దుకాణాల ద్వారా కాకుండా గ్రామంలో పాఠశాల లేదా గ్రామపంచాయతీలాంటి స్థలాన్ని ఎంపికచేసి అక్కడ రెవెన్యూ సిబ్బంది సహకారంతో చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లాలో ఏర్పాటు చేస్తున్న నాలుగు గోదాంలనుంచి గ్రామాలకు సరఫరాచేసి ప్రతి గ్రామంలో పంపిణీ చేయనున్నారు.

జిల్లాలో 2,40,602 మంది మహిళలకు..



జిల్లాలో ఒక లక్షా 91 వేల 176 తెల్ల రేషన్‌కార్డులు (ఎఫ్ఎస్‌సీ), 13 వేల 238 అంత్యోదయ కార్డులుండగా, 18 సంవత్సరాలు నిండిన మహిళలు 2 లక్షల 40 వేల 602 మంది ఉన్నట్లు గుర్తించారు. వారితోపాటు ఇంకా ఎవరైనా గుర్తింపులో తప్పిపోయిన వారు ఉన్నట్లయితే వారికి కూడా తగిన ఆధారాలు చూపిస్తే బతుకమ్మ చీరలు అందిస్తారు.

సెప్టెంబర్ 18నుంచి..

సెప్టెంబర్ 28న సద్దుల బతుకమ్మ పండుగ జరగనుండగా, సెప్టెంబర్ 20న ఎంగిలిపువ్వ బతుకమ్మతో బతుకమ్మ సంబరాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో సెప్టెంబర్ 18, 19, 20 తేదీల్లో 18 సంవత్సరాలు నిండిన పేద మహిళలందరికీ (అన్ని మతాలు, కులాలవారికి) చీరలు అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోంది. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక ఏటా నిధులు కేటాయిస్తూ బతుకమ్మ పండుగకు ఘనంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం పండుగకు మహిళలకు చీరలు ఇవ్వడం ఇదే తొలిసారి.

మండలాలవారీగా జాబితా..

మండలం	రేషన్‌కార్డులు	(మహిళలు)
(దండుమల్కాపురం టెక్స్‌టైల్ పార్కు గోదాం పరిధిలో)		
ఎస్.నారాయణపురం	13,363	14,438
చౌటుప్పల్	18,833	23,908
పోచంపల్లి	13,294	15,454
రామన్నపేట	15,079	17,719
(భువనగిరి శ్రీలక్ష్మీనర్సింహస్వామి డిగ్రీ కళాశాల గోదాం పరిధిలో)		
భువనగిరి	11,957	14,352
భువనగిరి అర్బన్	14,548	16,748
బీబీనగర్	12,644	14,896
తుర్కపల్లి	8,896	11,125
బొమ్మలరామారం	9,514	12,025
(ఆలేరు మార్కెట్ గోదాం పరిధిలో)		
ఆలేరు	12,184	13,803
రాజాపేట	11,126	12,873
యాదగిరిగుట్ట	13,486	16,096
మోటకొండూర్	7,028	8,160
(మోత్కూరు గోదాం పరిధిలో)		
మోత్కూరు	9,299	10,680
ఆత్మకూరు(ఎం)	8,393	9,853
అడ్డగూడూరు	7,978	9,158
వలిగొండ	16,632	19,294

గూడూరు ఉపసర్పంచ్

రాజీనామా



రాజీనామా పత్రం అందజేస్తున్న దృశ్యం

బీబీనగర్: బీబీనగర్ మండలం గూడూరు గ్రామ ఉపసర్పంచ్ బోయపల్లి నర్సింహారెడ్డి ఉప సర్పంచ్ పదవికి, పాలక వర్గ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ మేరకు మంగళవారం ఇన్‌చార్జి ఎంపీడీవో సాంబశివరావుకు రాజీనామాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామానికి నిస్వార్థంగా సేవచేస్తున్నప్పటికీ సహచర సభ్యులు తనపై అవిశ్వాసానికి ఒడిగట్టడం బాధ కలిగించి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

భువనగిరి కలెక్టరేట్: గీత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర కార్యదర్శి పబ్బు వీరస్వామి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎక్సైజ్ పాలసీ రద్దు చేసి కల్లుగీత సహకార సంఘాలకు శాశ్వత లైసెన్స్ పద్ధతి ప్రవేశపెట్టాలన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అయిలి సత్తయ్య, యాదయ్య, గాజుల యాదగిరి, అంజయ్య, వెంకటేష్, అశోక్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ-సూర్యాపేట రహదారికి

దక్కని ఎన్‌హెచ్ హోదా

రెండు వాణిజ్య పట్టణాల మధ్య ప్రయాణానికి ఇక్కట్లు

సిరిసిల్ల-పేట రహదారిని శెట్టిపాలెం వరకు విస్తరిస్తే ప్రయోజనం

అద్దంకి-నార్కట్‌పల్లి రోడ్డుకు అనుసంధానం

మెరుగుపడనున్న రవాణా సౌకర్యం

(మిర్యాలగూడ)

ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిపాదించిన మిర్యాలగూడ-సూర్యాపేట రోడ్డుకు జాతీయ రహదారి (ఎన్‌హెచ్) హోదా దక్కకపోగా, విస్తరణకు సైతం నోచుకోక రవాణాకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక పలు రాష్ట్ర, ఆర్అండ్‌బీ రోడ్లను జాతీయ రహదారులుగా గుర్తించేందుకు ప్రభుత్వం కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. దీంతో రాష్ట్రంలోని 31 జిల్లాల పరిధిలో 2,915 కిలోమీటర్ల విస్తరించి ఉన్న 21 ప్రధాన రహదారులను జాతీయ రహదారులుగా మార్చేందుకు కేంద్ర ఉపరితల రవాణా మంత్రిత్వశాఖ ఆమోదం తెలిపింది. వీటిలో పలు రహదారుల అభివృద్ధికి టెండర్లు సైతం పిలవగా, రోడ్డు విస్తరణ పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే నూతనంగా ఏర్పాటైన సూర్యాపేట జిల్లా నుంచి ప్రముఖ వాణిజ్య పట్టణమైన మిర్యాలగూడను కలిపే 31 కిలోమీటర్ల రోడ్డు జాతీయ రహదారిగా గుర్తింపునకు నోచుకోలేదు. మహారాష్ట్రలోని సీరోంచ పట్టణం నుంచి కరీంనగర్, జనగాం, సూర్యాపేట, మిర్యాలగూడ మీదుగా ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా కృష్ణపట్నం పోర్టు వరకు జాతీయ రహదారిగా మార్చాలని ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిపాదన రూపొందించింది. ఈ ప్రతిపాదనను ఎన్‌హెచ్‌ఏ(నేషనల్ హైవే అథారిటీ)కు కూడా సమర్పించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విభజన జరగడం, కొత్త ప్రభుత్వం రావడం, ఆ తరువాత పలు రహదారులకు జాతీయ హోదా దక్కినా సూర్యాపేట-మిర్యాలగూడ రోడ్డుకు మాత్రం ఆ అవకాశం కలగలేదు.

రెండు పట్టణాల మధ్య రాకపోకలకు ఇక్కట్లు

జిల్లా కేంద్రమైన సూర్యాపేట, వాణిజ్య పట్టణమైన మిర్యాలగూడ మధ్య రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు పడాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రి జగదీష్‌రెడ్డి చొరవతో సూర్యాపేట-మిర్యాలగూడ వయా భీమారం రహదారిని డబుల్ రోడ్డుగా మార్చేందుకు ప్రభుత్వం నిర్ణయించగా, ఏడాది కాలంగా విస్తరణ పనులు కొనసాగుతున్నాయి. అయితే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగా ఈ పనులు సగం మేర కూడా పూర్తికాలేదు. కాగా, ఈ రహదారికి జాతీయ హోదా దక్కితే రవాణా అభివృద్ధికి అవకాశం కలుగుతుంది. మిర్యాలగూడ, సూర్యాపేట పట్టణాల మీదుగా ఇప్పటికే పలు జాతీయ రహదారులు వెళ్తున్నాయి. హైదరాబాద్-విజయవాడ ఎన్‌హెచ్-65 జాతీయ రహదారి సూర్యాపేట మీదుగా వెళ్తుండగా తాజాగా సిరిసిల్ల-సిద్దిపేట మీదుగా వచ్చే జనగాం-అర్వపల్లి 184 కిలోమీటర్ల రహదారిని సూర్యాపేట వరకు పొడిగించి జాతీయ రహదారిగా గుర్తించి ఎన్‌హెచ్-65కు అనుసంధానం చేశారు. ఈ రహదారిని ఎన్‌హెచ్-65 మీదుగా పిల్లలమర్రి స్టేజీ నుంచి కుసుమవారిగూడెం, భీమారం, ఆమనగల్లు, రావులపెంట, మొల్కపట్నం మీదుగా శెట్టిపాలెం వద్ద నార్కట్‌పల్లి-అద్దంకి రోడ్డుకు కలుపుతూ 31 కిలోమీటర్లు పొడిగిస్తే రెండు జాతీయ రహదారులను అనుసంధానం చేయడంతోపాటు రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం కూడా మెరుగుపడుతోంది. మిర్యాలగూడ పట్టణానికి నాలుగు కిలోమీటర్ల దూరంలో శెట్టిపాలెం-సూర్యాపేట రోడ్డు ఉంది. అదేవిధంగా సూర్యాపేట పాత బస్టాండ్ నుంచి పిల్లలమర్రి స్టేజీ కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ రోడ్డును పొడిగిస్తే అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై ఉన్న వాడపల్లికి కలపడం ద్వారా రెండు రాష్ట్రాలను అనుసంధానం చేసే జాతీయ రహదారిగా కూడా గుర్తింపు పొందే అవకాశం కూడా ఉంటుంది.



విస్తరణకు నోచుకోని సూర్యాపేట-భీమారం సింగిల్ రోడ్డు

● జాతీయ హోదాలో మొండిచేయి

రాష్ట్ర రహదారి అయిన అద్దంకి-నార్కట్‌పల్లిపై 55 కిలోమీటర్లు విస్తరించి ఉన్న నార్కట్‌పల్లి-మిర్యాలగూడ రోడ్డు పూర్తిస్థాయిలో జాతీయ రహదారిగా గుర్తింపు పొందలేదు. కేవలం మిర్యాలగూడ-వాడపల్లి (తెలంగాణ సరిహద్దు) వరకు 26 కిలోమీటర్ల మేర మాత్రమే జాతీయ రహదారి హోదా దక్కింది. నార్కట్‌పల్లి-మిర్యాలగూడ, సూర్యాపేట-మిర్యాలగూడ ప్రధాన రహదారులకు ఎన్‌హెచ్ హోదా దక్కకపోవడంతో పారిశ్రామిక, వాణిజ్య రంగాల్లో అభివృద్ధి చెందిన మిర్యాలగూడకు తీరని అన్యాయం జరిగిందని వ్యాపారవర్గాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి సిరిసిల్ల-సూర్యాపేట వరకు గుర్తించిన 184 కిలోమీటర్ల జాతీయ రహదారిని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారి వరకు పొడిగిస్తే రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం మెరుగుపడుతుందంటున్నారు. మిర్యాలగూడ పట్టణంలో 132 రైస్ మిల్లులుండగా, జిల్లా కేంద్రమైన సూర్యాపేటలో భారీ గోదాంలు ఉన్నాయి. అంతేగాక సూర్యాపేట-మిర్యాలగూడ మధ్య ఏళ్ల తరబడి వర్తక, వాణిజ్య సంబంధాలు ఉన్నాయి. గతంలో తిప్పర్తి-నకిరేకల్ మీదుగా 82 కిలోమీటర్లు ప్రయాణించి మిర్యాలగూడ నుంచి సూర్యాపేటకు వెళ్లేవారు. ఆ తరువాత గరిడేపల్లి నుంచి దురాజ్‌పల్లి వరకు రోడ్డు విస్తరణ చేయడంతో 48 కిలోమీటర్ల దూరం ప్రయాణించి పేటకు చేరుకుంటున్నారు. పదహారేళ్ల క్రితం మూసీనదిపై భీమారం వద్ద లోలెవల్ వంతెన నిర్మాణం జరగడంతో భీమారం మీదుగా 35 కిలోమీటర్ల దూరంతో ఈ రెండు పట్టణాల మధ్య వాహనాల రాకపోకలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయి. రెండు ప్రధాన పట్టణాల మధ్య ఉన్న ఈ 35 కిలోమీటర్ల రహదారి సింగల్ రోడ్డు. దీంతో దూరభారమైనప్పటికీ గరిడేపల్లి మీదుగానే పేటకు వాహనాల రాకపోకలు సాగుతున్నాయి. పిల్లలమర్రి-వెదిరెవారిగూడెం వయా భీమారం మీదుగా శెట్టిపాలెం వరకు 31 కిలోమీటర్ల రోడ్డును జాతీయ రహదారిగా మారిస్తే దూరభారం తగ్గడంతోపాటు రెండు పట్టణాల మధ్య రవాణా సౌకర్యం మరింతగా మెరుగుపడుతుంది.

ఉసురు తీస్తున్న యమపాశాలు

- **రైతులు, మూగజీవాలను బలిగొంటున్న విద్యుత్ తీగలు**
- **పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్న కుటుంబాలు**
- **క్షేత్ర స్థాయిలో పట్టించుకోని సిబ్బంది**

(నల్లగొండ టౌన్)

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం.. నాసి రకం పరికరాలు రైతన్నల పాలిట యమపాశాలుగా మారుతున్నాయి. పొలాల్లో తెగి పడుతున్న విద్యుత్ తీగల కారణంగా ఏటా విద్యుదాఘాతానికి గురై రైతులతోపాటు మూగ జీవాలు మృత్యువాత పడుతున్నాయి. నాణ్యత లేని పరికరాలు, తక్కువ ఎత్తులో ఎల్‌టీ లైన్ తీగలు వేలాడుతుండటం, దానికి తోడు క్షేత్ర స్థాయి విద్యుత్ సిబ్బంది సకాలంలో స్పందించక పోవటంతో దిక్కు లేక రైతులే స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకోవాల్సి వస్తుండటంతో రైతులు మృత్యువాత పడుతున్నారు. అయితే వాటిని విద్యుత్ అధికారులు గుర్తించకుండా తూతూ మంత్రంగా లెక్కలు వేసి చేతులు దులుపుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. గడిచిన ఏడాది కాలంలో అధికారుల లెక్కల ప్రకారం ఉమ్మడి జిల్లాలో కేవలం 39 మంది విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. దీంతోపాటు 122 మూగ జీవాలు గురై మృత్యువాత పడ్డట్టు లెక్కలు చెబుతుండటంగా, అనధికారికంగా మాత్రం ఆ సంఖ్య రెట్టింపు స్థాయిలో ఉన్నట్టు సమాచారం.

రోడ్డున పడుతున్న రైతు కుటుంబాలు

విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రైతు కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి రోడ్డున పడుతున్నాయి. విద్యుదాఘాతంతో మృతి చెందిన వారు కాంట్రాక్ట్ కార్మికులైనా, ఇతరులైనా రూ.4లక్షలు, మూగ జీవాలైతే రూ.40 వేలు ఎక్స్‌గ్రేషియాగా చెల్లించాలని రెండేళ్ల క్రితం విద్యుత్ నియంత్రణ మండలి డిస్కమ్‌లను ఆదేశించింది. అయితే గడచిన ఏడాది జిల్లాలో అధికారిక లెక్కల ప్రకారం విద్యుదాఘాతంతో 39 మంది, 122 మూగ జీవాలు మృతి చెందినట్లు అధికారులు నివేదికను డిస్ట్రిబ్యూటరీ కంపెనీలకు పంపారు. అందులో ఇప్పటి వరకు కేవలం 19 మంది రైతులకు చెందిన కుటుంబాలకు మాత్రమే రూ.4లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెల్లిచారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 7 గురు మృతి చెందగా, 25 మూగ జీవాలు మృత్యువాత పడ్డాయి. దీనికి సంబంధించి ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా నష్ట పరిహారం చెల్లించలేదు. దీంతో కుటుంబాలు పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు పడుతున్నాయి.



పరిహారానికి ఎన్నో అడ్డంకులు

విద్యుదాఘాతంతో మృతి చెందిన రైతుల కుటుంబాలకు పరిహారం చెల్లింపులో అధికారులు నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. తొలుత విద్యుదాఘాతంతో మృతి చెందాడని నిర్ధారించాకే అధికారులు వారి రిజిస్టర్‌లో కేసు నమోదు చేసుకుంటారు. ఆ సమయంలోనే నానా కొర్రీలు పెట్టి కేసును నీరు గారుస్తున్నారని విమర్శలు ఉన్నాయి. తీరా కేసు నమోదయ్యాక పంచనామా, పోస్టుమార్టం రిపోర్టు, ఎఫ్ఐఆర్, లీగల్ ఏయిడ్ సర్టిఫికెట్ ఇతరత్రా పత్రాలు జత చేయాలన్న నిబంధనల కారణంగా మృతుల కుటుంబాలు పరిహారానికి నోచుకోలేకపోతున్నాయి. ఆయా పత్రాలను జారీ చేసేందుకు రెవెన్యూ, పోలీసు యంత్రాంగాలు సైతం సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరత

విద్యుత్ శాఖను ఎంతో కాలంగా క్షేత్రస్థాయి సిబ్బంది కొరత పట్టి పీడిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తిన సమయంలో విద్యుత్ అధికారులు, సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతో రైతులే స్వయంగా మరమ్మతులు చేసుకోవాల్సి వస్తోంది. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో జేఎల్ఎం, ఏఎల్ఎంల కొరత అధికంగా ఉండటంతో ఉన్న కొద్దిపాటి సిబ్బంది కూడా స్తంభాలెక్కి మరమ్మతులు చేసే పనులను పూర్తిగా మానేశారు. దీంతో రైతులు, గ్రామస్థులే ట్రాన్స్‌ఫార్మర్లు విద్యుత్ స్తంభాలు ఎక్కి మరమ్మతులు చేసుకుంటున్నారు. దానికితోడు ఇటీవల కాలంలో ట్రాన్స్‌ఫార్మర్లకు న్యూటల్ వైరు లాగడం మానేసి ఎర్తింగ్ ఏర్పాటు చేస్తున్నారు. ఎర్తింగ్‌లో లోపాలు, నిర్వహణ సరిగా లేకపోవడంతో ఊరంతా షాక్ కొట్టిన సందర్భాలు ఉన్నాయి. ఇటీవల తిప్పర్తి మండలంలో ఇదే తరహాలో ఓ వ్యక్తి విద్యుదాఘాతానికి గురయ్యాడు.

ఇంకెన్నాళ్లు ఈ మృత్యుఘోష?

ఏటా వర్షాకాలానికి ముందే విద్యుత్ సరఫరాలో లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు చర్యలు తీసుకోవాల్సి ఉన్నా, క్షేత్ర స్థాయిలో అలాంటి ఆ ప్రయత్నాలు జరగడటం లేదు. దీంతో పంట పొలాల్లోనే రైతన్నలు, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు బలవుతున్నారు. వ్యవసాయానికి ప్రభుత్వం 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నప్పటికీ తీసుకోవాల్సిన భద్రతా చర్యలను పాటించకపోవడం, లోపాలను సరిదిద్దుకోకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం, విద్యుత్ రంగ సంస్థలు భద్రతా చర్యలు తీసుకొని సరఫరాలోని లోపాలను గుర్తించి సరిదిద్దాలని, క్షేత్ర స్థాయిలో సిబ్బంది కొరతను తీర్చాలని రైతులు కోరుతున్నారు.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం




నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.00 (అడుగులు) (115.31 టీఎంసీలు)

నీటి విడుదల

ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 636 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 850 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 850 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 785.00 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 640.5 అడుగులు
ఇన్‌ఫ్లో : 1560 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 250 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 4.99 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : 1582 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 20 అడుగులుగా నమోదైంది.



సాగు చేస్తేనే... సాయం..

● సమన్వయ సమితులే కీలకం

● సెప్టెంబర్ 9లోగా ఏర్పాటుకు సన్నాహాలు

● కౌలు రైతులకు స్థానమేదీ..?

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

వర్షాభావం.. ప్రకృతి వైపరీత్యాలు.. గిట్టుబాటులేని ధరలతో నానాటికీ సంక్షోభంలో కూరుకుపోతున్న రైతులకు ఊరట కలిగించడానికి వచ్చే ఖరీఫ్ నుంచి ప్రారంభించనున్న ఎకరానికి రూ.4వేల సాయంపై రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలను నిర్దేశించింది. సాగు చేసే విస్తీర్ణం మేరకే పెట్టుబడి సాయం అందించే విధంగా రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తున్నారు. వ్యవసాయ యోగ్యం కాని భూములు, వ్యవసాయేతర భూములు, వివాదాల్లో గల భూములకు సాయం అందించబోమని మార్గదర్శకాల్లో స్పష్టం చేశారు. సాగుచేసే భూములకు పెట్టుబడి సాయం అందించడంలో గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి రైతు సమన్వయ సమితులు కీలకంగా మారనున్నాయి. అయితే వ్యవసాయమే జీవనాధారంగా బతుకులు వెళ్లదీస్తున్న కౌలు రైతులకు ఈ మాత్రం పెట్టుబడి సాయం అందకుండా పోతోంది. ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల్లో సాగుచేసే భూములు గల పట్టాదారులనే సభ్యులుగా చేర్చుకోవాలనే నిబంధనలతో భూమికి కౌలు చెల్లించి.. ఆరుగాలం శ్రమించి పంట సాగు చేస్తే.. కాలం కలిసి రాకపోతే నష్టపోయే కౌలు రైతుల విషయం పట్టించుకోకపోవడంతో కౌలు పెట్టుబడి సాయంలో కౌలురైతుల పరిస్థితిపై అయోమయం నెలకొంది.

సమన్వయ సమితులే కీలకం

రైతుల పంటల సాగుకు పెట్టుబడి సాయం పథకంలో రైతు సమన్వయ సమితులు కీలకం కానున్నాయి. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిల్లో రైతు సమన్వయ సంఘాల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభం కానున్నాయి. సమన్వయ సంఘాల ప్రాముఖ్యత, వాటి ఏర్పాటుపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేకంగా టీఆర్ఎస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశం ఏర్పాటు చేసి మంత్రులకు, ఎమ్మెల్యేలకు బాధ్యతలు అప్పగించారు. గ్రామస్థాయిలో 15 మంది, మండల, జిల్లా స్థాయిలో 24మంది, రాష్ట్రస్థాయిలో 42మంది సభ్యులతో ఏర్పాటు చేయనున్నారు. సమన్వయ కమిటీ సభ్యుల్లో మూడింట ఒక వంతు మహిళా రైతులకు ప్రాతినిధ్యం కల్పిస్తారు. అదే విధంగా అన్ని కులాలకు అవకాశం కల్పించనున్నారు. గ్రామ స్థాయి రైతు సమన్వయ సమితిలో భూమి పట్టా కలిగి ఉండి సంబంధిత గ్రామ నివాసిగా ఉన్నవారికే అవకాశం కల్పించనున్నారు. ప్రతి సమన్వయ సమితికి ఒక్కో సమన్వయకర్త ఉంటారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయ కమిటీ సభ్యులను, సమన్వయకర్తలను ప్రభుత్వమే నామినేట్ చేయనుంది. సమితి సభ్యులే ప్రభుత్వం అందించే ఎకరానికి రూ.4వేల సాయం పథకంతో పాటు క్రాప్ కాలనీలు, పండించిన పంటలకు గిట్టుబాటు ధర దక్కేవిధంగా మార్కెటింగ్ సదుపాయాల వంటి అంశాలను పర్యవేక్షించనుంది. సమన్వయ సమితిల ఏర్పాటుకు అధికార పార్టీ నేతలు సన్నాహాలు ప్రారంభించారు. సెప్టెంబరు 9వ తేదీలోపు వీటిని ఏర్పాటు చేయడానికి యాదాద్రి భువనగిరి జిల్లాకు మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు. ఎమ్మెల్యేల సూచనల మేరకు రెవెన్యూ గ్రామాల వారీగా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా గ్రామ, మండల, జిల్లాస్థాయిలో రైతు సమన్వయ సమితుల ఏర్పాటుకు ప్రయత్నాలు ప్రారంభిస్తున్నారు. సమన్వయ సమితిలో ప్రాతినిధ్యం కోసం గ్రామ, మండల స్థాయి నాయకులు ఎమ్మెల్యేలు, మండల స్థాయి ప్రజాప్రతినిధులతో సంప్రదింపులు చేస్తున్నారు.

జిల్లాలో 299 రైతు సమన్వయ సమితులు

రాష్ట్ర ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి రైతులకు అందించే పెట్టుబడి సాయం పథకం అమలుకు ఏర్పాటుకు రెవెన్యూ గ్రామ ప్రాతిపదికన రైతు సమన్వయ సమితులు ఏర్పాటు చేయనుంది. దీని ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలోని 299 రెవెన్యూ గ్రామాల్లో గ్రామ స్థాయి రైతు సమన్వయ సమితులను ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా 16 మండల స్థాయి రైతు సమన్వయ, ఒక జిల్లా రైతు సమన్వయ సమితి ఏర్పాటు కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా దాదాపు 6లక్షల ఎకరాల సాగుకు యోగ్యమైన భూమి విస్తీర్ణం ఉన్నట్టుగా అనధికార అంచనా.. జిల్లాలో రెవెన్యూ రికార్డుల ప్రకారం 1-బీ ప్రకారం 2.20లక్షల మంది రైతులు ఉండగా.. వ్యవసాయ శాఖ ఇప్పటి వరకు 1.80లక్షల మంది రైతుల వివరాలను సేకరించింది. ప్రభుత్వం వచ్చే ఖరీఫ్ సీజన్ నుంచి జిల్లాలోని సాగు చేస్తున్న పంటల వివరాలను సేకరించిన ప్రకారం ఎకరానికి రూ.4వేల చొప్పున అందించనున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన పంట విస్తీర్ణం ప్రకారం రబీలో కూడా ఎకరానికి మరో రూ.4వేలను అందజేస్తారు. అయితే సాగుకు యోగ్యంకాని, వ్యవసాయేతర భూములకు, వివాదాల్లో ఉన్న భూములకు ఈ పెట్టుబడి సాయం పథకం వర్తించదని ప్రభుత్వం ప్రకటించింది.

పట్టా ఉన్న రైతులకే సభ్యత్వం..

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయంపై ఆధారపడి బతుకుతున్న రైతులను ఆదుకోవడానికి ప్రవేశపెడుతున్న ఎకరానికి రూ.4వేల పెట్టుబడి సాయం పథకం అమలుకు గ్రామాల్లో ఏర్పాటు చేస్తున్న గ్రామస్థాయి రైతు సమన్వయ సమితిలో పట్టాకలిగి, సాగు చేస్తున్న రైతులకే అవకాశం కల్పించాలని మార్గదర్శకాలు విడుదల చేశారు. వ్యవసాయానికి యోగ్యం కాని, వ్యవసాయేతర భూములకు, వివాదాల్లో భూములకు ఈ పథకం వర్తించదని ప్రకటించింది. దీంతో ఇతరుల భూములు సాగు చేసుకుని జీవిస్తున్న కౌలు రైతుల పరిస్థితి ఏమిటనేది స్పష్టం కావడం లేదు. సాగుభూములు కలిగిన వ్యాపారులు, ఉద్యోగులు తాము వ్యవసాయం చేయలేకపోవడంతో.. భూములు లేక, ఇతరత్రా జీవనోపాధి అవకాశాలు లేని రైతులు వారి భూములు సాగుచేసుకుని కౌలు చెల్లించడం జరుగుతోంది. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఇటువంటి కౌలు రైతులు దాదాపు 20శాతం వరకు ఉంటారని అంచనా.. వాస్తవానికి కరువు, ప్రకృతి వైపరీత్యం, గిట్టుబాటు ధరలు లేక నష్టపోతున్న రైతుల్లో కౌలుదారు రైతులే అధిక శాతం ఉంటారు.. రైతు ఆత్మహత్యల ఘటనల్లో కూడా కౌలు రైతులే ఎక్కువ అని గణాంకాలు చెబుతున్నాయి.

అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నష్టం వాటిల్లకుండా.. అప్పుల పాలు కాకుండా ప్రతిష్టాత్మక పథకంగా చేపడుతున్న ఎకరానికి రూ.4వేల పెట్టుబడి సాయం నిజమైన బాధితులకు అందకుండా పోతుండటంపై కౌలు రైతుల్లో ఆందోళన వ్యక్తమవు తోంది. ప్రభుత్వం ఇప్పటికే ఇన్‌పుట్ సబ్సిడీలు, పంటరుణాలపై కౌలు రైతులపై నిర్లక్ష్యం చేస్తుండగా.. తాజా పెట్టుబడి సాయం పథకంలో కూడా వారిని విస్మరించడం శోచనీయమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

క్షేత్రపాలకుడికి శాస్త్రోక్తంగా నాగవల్లీ దళార్చనలు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మంగళవారం క్షేత్రపాలకుడు ఆంజనేయస్వామికి నాగవల్లీ దళార్చనలు, లక్ష్మీనృసింహుడికి నిత్య పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. కొండపైన పుష్కరిణి వద్దనున్న ఆంజనేయస్వామి ఆలయంలో అర్చకులు స్వామిని వేదమంత్రాలు, పంచామృతాలతో అభిషేకించారు. సింధూరం, వివిధ పూలమాలలతో అలంకరించి తమలపాకులతో సహస్రనామార్చనలు జరిపారు. వడపప్పు, పానకం, బూరెలు, అరటిపండ్లు నివేదన చేసి భక్తులకు పంచిపెట్టారు. కొండపైన వానరాలకు అరటిపండ్లను ఆహారంగా ఇచ్చారు. అదేవిధంగా వేకువజామున స్వయంభువులను, బాలాలయ కవచమూర్తులను ఆరాధించారు. నిజాభిషేకం, తులసీ అర్చనలు చేసి హోమ పూజలు చేపట్టారు. అనంతరం ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి నిత్య కల్యాణోత్సవాన్ని ఆగమ శాస్త్రరీతిలో నిర్వహించారు. అనుబంధ శివాలయంలో ముక్కంటికి నిత్య పూజలు, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు స్మార్త పద్ధతిలో ఆరాధనలు కొనసాగాయి.

నిత్య ఆదాయం రూ.3.82లక్షలు

స్వామికి మంగళవారం భక్తుల నుంచి రూ.3,82,756 ఆదాయం సమకూరింది. ప్రధానబుకింగ్ ద్వారా రూ.31,368, ప్రత్యేక దర్శనాల ద్వారా రూ.13,100, వ్రతపూజల ద్వారా రూ.17,500, కల్యాణకట్ట ద్వారా రూ.14,000, గదుల విచారణశాఖ ద్వారా రూ.39,090, ప్రసాదాల విక్రయం ద్వారా రూ.2,05,070, శాశ్వతపూజల ద్వారా రూ.12,000 వచ్చినట్టు దేవస్థాన అధికారులు తెలిపారు.



ఆంజనేయస్వామికి ఆకుపూజ నిర్వహిస్తున్న అర్చకులు

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 5

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఉద్యోగ, వ్యాపారాల్లో లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు. సంకల్పం నెరవేరుతుంది. వృత్తిపరమైన సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. సహోద్యోగులతో చర్చలు ఫలిస్తాయి.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆంతరంగిక చర్చలు ఫలిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పూజలు, వేడుకల్లో పాల్గొంటారు. విరాళాలు, దానధర్మాలకు ఖర్చు చేస్తారు.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రియతముల కలయికతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. సమావేశాల్లో మార్పులకు ప్రయత్నిస్తారు. వేడుకలు, శుభకార్యాల్లో ఉత్సాహంగా పాల్గొంటారు. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాలకు అవసరమైన పత్రాలు, సరకుల రవాణాకు అనుకూలం. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు లాభిస్తాయి. రిజిస్ట్రేషన్లకు శుభతరుణం. సన్నిహితు ఆరోగ్య విషయాలపై దృష్టి సారిస్తారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు లాభిస్తాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. షాపింగ్, క్రయవిక్రయాలకు అనుకూలం. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): బదిలీలు, మార్పులకు అనుకూలం. దూరంలో ఉన్న బంధుమిత్రులను కలుసుకుంటారు. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. వాయిదాపడుతున్న పనులు పూర్తి చేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): సోదరీసోదరుల విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు ఆనందం కలిగిస్తాయి. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లపై ఒక నిర్ణయానికి వస్తారు. విలువైన సమాచారం అందుకుంటారు. విద్యార్థులకు శుభప్రదం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థికపరిస్థితి ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆర్థిక సంస్థలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ప్రేమానుబంధాలు బలపడతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సంకల్పం నెరవేరుతుంది. ప్రభుత్వ సంస్థలు, రాజకీయ రంగాల వారు గౌరవ, మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వృత్తి, వ్యాపారాల విషయంలో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దూరంలో ఉన్న ప్రియతములను కలుసుకుంటారు. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు, ఉత్సవాలకు నిధులు సమకూరతాయి. ముఖ్య సమాచారం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): బృందకార్యక్రమాలు, వేడుకలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. షాపింగ్ ఆనందం కలిగిస్తుంది. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో సమావేశాలు ఫలిస్తాయి. పూర్వ మిత్రులను కలుసుకుంటారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఉన్నత పదవులు అందుకుంటారు. భాగస్వామి సహకారంతో వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. జన సంబంధాలు మెరుగుపడతాయి. వేడుకలు, శుభకార్యాల్లో ప్రముఖులను కలుసుకుంటారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై గ్రామసభ

వలిగొండ : మండలంలోని వర్కుట్‌పల్లి గ్రామంలో కాళేశ్వరం ప్రాజెక్ట్ కింద భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులతో చౌటుప్పల్ ఆర్డీవో సూరజ్‌కుమార్ మంగళవారం గ్రామసభ నిర్వహించారు. భూనిర్వాసితుల అభిప్రాయాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించడం జరుగుతుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా కన్వీనర్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గొర్రెల యూనిట్లను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు



గొర్రెలను పరిశీలిస్తున్న కలెక్టర్ అనితారామచంద్రన్

రామన్న పేట : ప్రభుత్వం నుంచి మంజూరైన గొర్రెలను విక్రయిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయడంతోపాటు తీసుకున్న రుణం రికవరీ చేస్తామని కలెక్టర్ అనితా రామచంద్రన్ హెచ్చరించారు. రామన్న పేటలో కచగంచి మాధవి, కడగంచి సంధ్యలకు మం జూరు చేసిన గొర్రెల యూనిట్లను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ మేరకు గొర్రెల ఆరోగ్యం, తదితర పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 7500గొర్రెల యూ నిట్లు గాను 2500 వందల యూనిట్లను పంపిణీ చేశా మన్నారు. ఇందులో 3శాతం గొర్రెలు వివిధ వ్యాధులతో చనిపోయాయన్నారు. త్వరలో పశువైద్య ఆధికారులను నియమిస్తా మన్నారు. రెండు మండలాలకు ఒక పశు వైద్యధికారి ఉండటం వల్ల ఇబ్బంది కలుగుతుంద న్నారు. నెల్లూరు జిల్లా గొర్రెలు మృతి చెందుతున్నా యని, గుంటూర్ జిల్లా గొర్రెలు కొనుగోలు చేస్తామన్నారు.

వలిగొండ : మండలంలోని మందాపురం, కంచన పల్లి మదిరె కోమటికుంటలో గొర్రెల పెంపకందారులు ప్రభుత్వం నుంచి గొర్రెల యూనిట్లు పొందిన లబ్ది దారుల యూనిట్ల కలెక్టర్ అనితారామచంద్రన్ మంగళ వారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.

పాఠశాలకు ఫర్నీచర్ పంపిణీ


జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలకు ఫర్నీచర్ పంపిణీ చేసిన వైద్య బృందం

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం 20డ్యుయల్ డెస్క్ బెంచీలను మంగళ వారం హైదరాబాద్‌కు చెందిన వైద్యబృందం పంపిణీ చేసింది. రూ.50 వేల విలువ గల ఫర్నీచర్‌ను అల్లాని అండాలమ్మ స్మారకార్థం ఆమె కుమారుడు అల్లాని దామోదర్, దేవినేని కరుణదేవి స్మారకార్థం ఆమె కూ తురు డాక్టర్ కిరణ్మయి, ఊటుకూరు శకుంతలమ్మ స్మారకార్థం ఆమె కోడలు డాక్టర్ పద్మజ, డాక్టర్ వనజారెడ్డి పాఠశాలకు ఫర్నీచర్ సమకూర్చారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం డాక్టర్ హెచ్ శిరీష, ఎస్ఎంసీ చైర్మన్ నక్క సంగీత, ఇన్‌చార్జి హెచ్‌ఎం ఆర్.పద్మకుమారి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్‌రెడ్డి, జె.సుదర్శనం, పి.సత్తిరెడ్డి, పి,శివజ్యోతి, గోపీ, ఈ.రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై అవగాహన సదస్సు

వలిగొండ : వలిగొండ మండల పరిషత్ కార్యాలయంలో ఓడీఎఫ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీరాముల నాగరాజు మాట్లాడుతూ 2018 జూన్ 2వరకు మండలంలోని అన్ని గ్రామాలను పూర్తిస్థాయిలో ఓడీఎఫ్ గ్రామాలుగా మార్చడానికి ప్రజలు సహకరించాలని, దీనికి ప్రజాప్రతినిధులు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కంచనపల్లి, గోపరాజుపల్లి, కేర్చిపల్లి, చిత్తాపురం, మందాపురం, రెడ్డరేపాక గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ఎంపిక చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయనాయక్, ఈవోపీఆర్‌డీ పద్మావతి, ఏపీవో హిమానియల్, ఏపీఎం జాని పాల్గొన్నారు.

'ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి'


సింగిల్‌విండో లబ్ధిదారుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

భూదాన్‌పోచంపల్లి : ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని భూదాన్‌పోచంపల్లి పీఏసీఎస్- ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు మర్రి నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండలపరిధిలోని భీమనపల్లి గ్రామానికి చెందిన సింగిల్‌విండో సభ్యుడు కానపురం ముత్యంరెడ్డి(70) అనే లబ్ధిదారుడి కుటుంబానికి రూ.16వేలు ఆర్థిక సాయం చైర్మన్ మర్రి నర్సింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ నక్క యాదయ్య, సెక్రటరీ సద్దిపల్లి బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా పాఠశాల తనిఖీ

చౌటుప్పల్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలను జీసీడీవో సుశీల ఆకస్మిక తనిఖీ చేశారు. 3ఆర్ఎస్ నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. మేనును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. దుప్పట్లు, గ్లాసులు, ప్లేట్లు, అందజేశారు.

సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఏడీఏ దేవ్‌సింగ్



భూదాన్‌పోచంపల్లి : రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలని భువనగిరి వ్యవసాయ సహాయ సంచాలకుడు దేవ్‌సింగ్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని గౌసుకొండ, పోచంపల్లి గ్రామాల్లో పర్యవేక్షణ జరిపారు. ఈ సందర్భంగా వరి పంటలో ఎక్కువగా వచ్చే నట్టపిప్పి, తాటాకు తెగులు, ఆకుముడత తెగులు వాటి నివారణ చర్యలను, సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమాల్లో ఏవో ఎజాజ్ అలీఖాన్, ఏఈవో స్వప్న, మానస తదితరులు పాల్గొన్నారు.

కిరాణ సామగ్రితో గణేష్ మండపం


భూదాన్‌పోచంపల్లిలో వినూత్నరీతిలో వినాయక మండపం

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లి మండల కేంద్రానికి చెందిన కిరాణ వ్యాపారి విడెం విష్ణు గణేష్ ఉత్సవాల్లో భాగంగా వినూత్న రీతిలో మండపం డెకరేషన్ ఏర్పాటు చేయడంతో భక్తులను విశేషంగా ఆకర్షిస్తోంది. బయట నుండి ఏ వస్తువును అలంకరణకు వినియోగించకుండా కేవలం తన కిరాణం దుఖాణంలో ఉండే నిత్యావసర వస్తువులను మండపానికి ఉపయోగించి స్వామివారిచే ఔరా అనిపించుకునే తరహాలో పూజలు నిర్వమిస్తున్నారు. ఆయన మండపానికి ఉపయోగిస్తున్న వస్తువులు అగర్ బత్తీల పుడాలు, నూనె డబ్బాలు, రంగురంగుల కాగితాలు, ప్రతి వస్తువులను వినియోగించారు. గత కొన్ని సంవత్సరాలుగా తనదైన పద్ధతిలో మండపాన్ని తయారీ చేసి నిలువెత్తు వినాయక విగ్రహాన్ని ప్రతిష్ఠించి నిత్యం పూజలు నిర్వహిస్తూ, భజనలు కీర్తనలు పాడుతూ తన భక్తిభావాన్ని చాటుకుంటున్నాడు. నవరాత్రులు వినాయకుడి మాలను ధరించి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలు జరుపుతూ విడెం విష్ణు భక్తి పలువురికి ఆదర్శంగా నిలిచింది.

'గమ్మతి గమ్మతి' హాస్యకథ ఆవిష్కరణ

రామన్న పేట : రామన్నపేటకు చెందిన ప్రముఖ బాలల కథా రచయిత పెండెం జగదీశ్వర్ రచించిన గమ్మతి గమ్మతి కథలు హాస్య కథా సంకలానాన్ని తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్‌నందిని సిద్దారెడ్డి మంగళవారం హైదరాబాద్‌లో అవిష్కరించారు. ఈ సందర్భంగా సిద్దారెడ్డి మాట్లాడుతూ పిల్లల కోసం తెలంగాణ భాషలో బాలసాహిత్యాన్ని పిల్లల భాషను లోతుగా అధ్యయనం చేసి అచ్చమైనా తెలుగు భాషలో జగదీశ్వర్ వినూత్నప్రయత్నం చేశారన్నారు. కార్యక్రమంలో డాక్టర్ పత్తిపాటి మోహన్, సాయన్న, శ్రీనివాస్, రాములు పాల్గొన్నారు.

టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా శ్రీనివాస్‌రెడ్డి

సంస్థాన్‌నారాయణపురం : కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా గుజ్జ గ్రామానికి చెందిన దోడా శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్‌చార్జి, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ మల్లురవి ఆదేశాలు జారీచేశారు. నియమాకానికి సహక రించిన టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, డాక్టర్ మల్లు రవి, బూడిద భిక్షమయ్యగౌడ్, పాల్వాయి స్రవంతిలకు కృతజ్ఞతలు తెలిపారు.

జనరిక్ మందుల షాపును ప్రారంభించాలి

చౌటుప్పల్ రూరల్ : పట్టణ కేంద్రంలో జనరిక్ మందుల షాపును ప్రారంభించాలని చేనేత కార్మిక సంఘం నాయకులు అవిరేను స్వామి ఆర్‌డీవోకు వినతిపత్రం అందజేశారు. అవగాహన లేకపోవడంతో గతంలో ప్రారంభించిన షాపును 2నెలలకే మూసివేశారన్నారు.

చెక్కుఅందజేత

సంసాన్థ్‌నారాయణపురం : సంసాన్థ్ నారాయణపురం మండలంలోని బొటిమీది తండాకు చెందిన వాంకుడొతు పాండుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ. 14వేల చెక్కును టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మంగళవారం అందజేశారు.

సెప్టెంబర్ 7 నుంచి పాఠశాలల క్రీడలు

వలిగొండ : సెప్టెంబర్ 7నుంచి పాఠశాలల క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంఈవో విజయరావు తెలిపారు. మంగళవారం ఎమ్మార్సీ భవన్‌లో పీఈటీలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సెప్టెంబర్ 7న అండర్-17 బాలబాలికలకు, 8న అండర్-14 వారికి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ క్రీడలను శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్నబాల బాలికలు వయస్సు ధృవీకరణ పత్రంతో అదేరోజు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని తెలిపారు.

ఉచిత అన్నదానం

చౌటుప్పల్ టౌన్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని కృష్ణావేణి పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మూల రాజయ్య, అరుణశ్రీ. మూల రవి, లత, బొంగు జంగయ్యగౌడ్, దాచేపల్లి ప్రకాష్ గుప్త, బత్తుల శంకర్, కుంటల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

దేవయజ్ఞము

చౌటుప్పల్ : స్థానిక హనుమాన్‌నగర్‌లో మహిళ పతంజలి సంస్థ ఆధ్వర్యంలో దేవయజ్ఞం నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళ సమితి అధ్యక్షురాలు మంజుశ్రీ, సుశీల, రోజ, సత్యశ్రీ, ప్రభారి, సంధ్య, పాండు, మోహన్‌రెడ్డి, నాంపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, భూదాన్‌పోచంపల్లి, సంస్థాన్‌నారాయణపురం మండలాల వినియోగదారులు ఈనెల 28 నుంచి 29 వరకు బుకింగ్ చేసుకున్న వారికి మంగళవారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - లై
శ్రీనివాస - అర్జున్‌రెడ్డి
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : వీఐపీ-2

స్వచ్ఛ పాఠశాల


మొల్కచెర్ల ప్రాథమికోన్నత పాఠశాల



ఆ పాఠశాల ప్రాంగణంలోకి అడుగుపెట్టగానే పచ్చదనం, పరిశుభ్రత స్వాగతం పలుకుతుంది. ప్రతి చెట్టును ఓ ప్రముఖ రచయిత పేరుతో పిలుచుకుంటూ అపురూపంగా వాటి ఆలనా పాలనా చూసుకోవటం అక్కడి ఉపాధ్యాయులు, విద్యార్థులు అదృష్టంగా భావిస్తుంటారు. గోడలపై చరిత్ర విశేషాలను తెలిపే చిత్రాలు, వృత్తి ధర్మానికి న్యాయం చేసే ఉపాధ్యాయులు, క్రమశిక్షణ గల విద్యార్థులు, సేవాగుణం గల దాతలు ఆ పాఠశాలకే సొంతం. అదే అడవి దేవులపల్లి మండలం మొల్కచెర్ల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల. మారుమూల గ్రామాల్లో సైతం పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలకు మించి విద్యలో నూతన ఒరవడిని సృష్టిస్తోంది. ప్రధానోపాధ్యాయుడి దృఢ సంకల్పానికి ఉపాధ్యాయులు, గ్రామస్థుల సహకారం తోడవడంతో రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొంది 2016-17 గాను రాష్ట్ర స్థాయిలో స్వచ్ఛ పాఠశాలగా ఎంపికై జాతీయ స్థాయికి నామినేట్ కావడం విశేషం.

● అడవిదేవులపల్లి(దామరచర్ల)


స్వచ్ఛభారత్‌లో భాగంగా మొక్కలు నాటుతున్న ఉపాధ్యాయులు

మొల్కచెర్ల చుట్టుపక్కల గిరిజన తండాలు అధికం. 2011లో పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడిగా వడ్త్యా వెంకట్రాంనాయక్ బాధ్యతలు చేపట్టడంతో పాఠశాల రూపు మారిపోయింది. విద్యార్థులను పాఠశాలలో చేర్పించేందుకు ఇంటింటి సర్వే నిర్వహించి తల్లిదండ్రులకు విద్య యొక్క ఆవశ్యకతను వివరించి.. పిల్లల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు నిరంతరం కృషి చేస్తున్నారు.

పాఠశాలలో ప్రత్యేకతలు

పాఠశాల గేటు వద్ద నుంచే ఆహ్లాదకర వాతావరణం ఉట్టిపడుతుంది. పరిశుభ్రతను తెలిపే పలు చిత్రాలు పాఠశాల గోడలపై దర్శనమిస్తుంటాయి. పాఠశాల వరండా, తరగతి గదుల్లో ప్రముఖుల చిత్రాలు, విజ్ఞానశాస్త్రానికి సంబంధించిన చిత్రాలు, అత్యవసర ఫోన్ నెంబర్లు, పాఠశాల బాలిక చేతన కమిటీ, పచ్చదనం - పరిశుభ్రత కమిటీ, క్రీడలు సాంస్కృతిక కమిటీ, మధ్యాహ్న భోజన కమిటీలను విద్యార్థులతో ఏర్పాటు చేసి అట్టి కమిటీల పేర్లు గోడలపై పెయింటింగ్ రూపంలో పొందుపర్చారు. పాఠశాలలోకి అడుగుపెట్టగానే ప్రశాంతమైన వాతావరణం చూపరులను ఆకట్టుకుంటోంది.


పాఠశాల ప్రాంగణంలో చెట్లు



విద్యార్థులకు కంప్యూటర్‌లో ప్రావీణ్యం

గత కొన్నేళ్ల క్రితం పాఠశాలకు కంప్యూటర్‌ను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో పలువురు విద్యార్థులు కంప్యూటర్ విద్యలో ప్రావీణ్యం సంపాదించారు. విద్యార్థులకు ప్రతిరోజు గంటపాటు కంప్యూటర్ విద్యను అందిస్తున్నారు. దాతల సహకారంతో పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్ర మాలు చేపట్టారు. విద్యార్థులకు సులభంగా విద్యను అందించేందుకు హెచ్ఎం.వెంకట్రాంనాయక్ సొంతంగా రూ.16,000 వెచ్చించి ప్రొజెక్టర్‌ను కొనుగోలు చేసి విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు.

విద్యార్థులు సాధించిన విజయాలు

పాఠశాల విద్యార్థులు చదువు, పచ్చదనం, పరిశుభ్రతలోనే కాకుండా ప్రయోగాలు నిర్వహించడంలోనూ దిట్టే. సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై, పొగతాగడం వల్ల ఊపిరితిత్తులు ఏ విధంగా చెడిపోతాయి. తుఫానులు ఏ విధంగా సంభవిస్తాయనే పలు ప్రయోగాలు నిర్వహించారు. గణితశాస్త్రంపై మక్కువ ఉన్న విద్యార్థులతో ప్రయోగాలు నిర్వహిస్తుంటారు. 2012, 2013లో జిల్లా స్థాయి విజ్ఞాన శాస్త్ర మేళాలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి అవార్డులను సొంతం చేసుకున్నారు. 2015 డిసెంబర్‌లో నిర్వహించిన స్వచ్ఛ పాఠశాల అవార్డుల్లో జిల్లా స్థాయిలో ప్రథమస్థానంలో పాఠశాల నిలిచింది. 2016-17 గాను రాష్ట్రస్థాయిలో స్వచ్ఛ పాఠశాలగా ఎంపికై జాతీయస్థాయికి నామినేట్ అయింది.

క్రమశిక్షణ భేష్

విద్యార్థులకు క్రమశిక్షణతోపాటు చదువుల్లోను ఉపాధ్యాయులు తీర్చిదిద్దారు. మధ్యాహ్న భోజనం అమలు పద్ధతి ప్రకారం ఉంటుంది. ప్రతిరోజు విద్యార్థులతో ఉపాధ్యాయలు యోగా చేయిస్తారు. ప్రతిరెండు నెలలకో సారి ఎస్ఎంసీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారంపై చర్చిస్తుంటారు.

విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం..



ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలకు తోడు దాతల సహకారంతో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నాం. పాఠశాల అభివృద్ధికి అదనపు సమయాన్ని కేటాయిస్తున్నాం. రానున్న రోజుల్లో దాతల సహకారంతో విద్యార్థులకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొంటున్నాం.

- వడ్త్యా వెంకట్రాంనాయక్, ప్రధానోపాధ్యాయుడు.


పూలు ప్రియం



గతమెంతో నయం

పుష్పం.. ఫలం.. తోయం ఇవి పూజకు ప్రధాన సాధనాలు. వీటిని దేవుడికి ప్రాణ ప్రదాతలుగా భక్తులు భావిస్తారు. సాధారణంగా తొలి ఏకాదశితో పండుగల కోలాహలం మొదలవుతోంది. శ్రావణం తర్వాత వచ్చే భాద్రపద మాసం అత్యంత పవిత్రమైందని మహిళలు భావిస్తారు. కుటుంబ ఆయురారోగ్యాలు, సిరిసంపదల కోసం తమ ఆరాధ్య దేవతలను మాసాంతం వరకు భక్తిశ్రద్ధలతో పూజిస్తారు. పూజలో పుష్పం లేకపోతే దేవుడు అనుగ్రహించడని భక్తుల విశ్వాసం. ఇంట్లో, గుడిలో జరిపే ఏ చిన్నపాటి పూజకైనా పూలు ఉండాల్సిందే. ఈ మాసంలో పూజలకు ప్రాధాన్యం ఏర్పడటంతో ఈ మాసం ఆరంభం నుంచే పూల ధరలు కొండెక్కాయి. పూల ధరలు బహిరంగ మార్కెట్లో భగ్గుమంటున్నాయి. మూరెడుపూలు జడలో అలంకరించుకోవడానికి మహిళలు రూ.20 ఖర్చు చేయాల్సి వస్తోంది.

- మిర్యాలగూడ అర్బన్



తగ్గిన సాగువిస్తీర్ణం...

హైదరాబాద్, ఖమ్మం, మెదక్ జిల్లాలోని మెట్టప్రాంతాల్లో సాగైన తోటల నుంచి పూలు జిల్లాల ప్రధాన కేంద్రాలకు దిగుమతి అవుతాయి. జూలై, ఆగస్టు మాసాల్లో పూలు మార్కెట్‌కు వస్తాయి. ఈ ఏడాది ఎండల తీవ్రతతో భూగర్భజలాల మట్టం పడి పోవడంతో ఆయా ప్రాంతాల్లో సాగు విస్తీర్ణం తగ్గింది. శ్రావణ మాస డిమాండ్‌కు అనుగుణంగా పూల దిగుమతి లేనందున ధరలు ప్రియమయ్యాయి.

పొరుగు రాష్ట్రాలనుంచి దిగుమతి

తెలంగాణ ప్రాంతంలో పూల తోటల సాగు విస్తీర్ణం తగ్గిన నేపథ్యంలో వ్యాపారులు ఇతర రాష్ట్రాల పూల దిగుబడులపై ఆధారపడాల్సి వస్తోంది. గుంటూరు, నర్సరావుపేట, కర్ణాటక, బెంగళూరు నుంచి పూలను దిగుమతి చేసుకుంటున్నారు. ప్రస్తుతం శుభ గడియలు ఉండటంతో పూల విక్రయాలు ఊపందుకున్నాయి. సోమ, గురు, శుక్ర, శనివారాల్లో బహిరంగ మార్కెట్లో పూల కొరత అధికంగా ఉంటోంది. ఆయా రోజుల్లో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతైన పూలను కొద్ది గంటల వ్యవధిలోనే వ్యాపారులు విక్రయిస్తున్నారు. పూలకు డిమాండ్ పెరగడంతో కావాల్సిన పూలకోసం రెండు, మూడు రోజులు ముందుగానే ఆర్డర్, అడ్వాన్స్ ఇచ్చి పూలను కొనుగోలు చేయాల్సి వస్తోందని వ్యాపారులు తెలిపారు. రూ.15వేల విలువైన పూలను కొనుగోలు చేస్తే వాటిని జిల్లాలోని ప్రధాన పట్టణాలకు తీసుకువచ్చేందుకు రూ.1500 నుంచి రూ.2వేల రవాణా భారం పడుతుందని వ్యాపారులు చెబుతున్నారు. తమకు గిట్టుబాటు కావడం కోసం ధరలు పెంచి అమ్మాల్సి వస్తోందని చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వినాయక చవితి, బతుకమ్మ, దసరా పండుగల నాటికి పూల ధరలు మరింతగా పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బహిరంగ మార్కెట్లో పూల ధరలు ఇలా..

పూలరకం	ఆషాడంలో	శ్రావణం	భాద్రపదం
1. గులాబి (20పూలకట్ట)	రూ. 80	రూ. 110	రూ.120
3. చామంతి (50గ్రా.)	రూ. 10	రూ. 20	రూ.20
2. బంతి (కిలో)	రూ. 90	రూ. 150	రూ.80
4. మల్లెపూలు (కిలో)	రూ. 350	రూ. 500	రూ.360
5. కనకాంబరాలు (కిలో)	రూ. 600	రూ. 800	రూ.700
6. సన్న జాజి (కిలో)	రూ. 300	రూ. 450	రూ.320
7. జరబరా (10పూల కట్ట)	రూ. 60	రూ. 120	రూ.80
8. ఆస్పరా (250గ్రా.)	రూ. 25	రూ. 60	రూ.30
9. లిల్లీ (100గ్రా.)	రూ. 45	రూ. 80	రూ.65

పెళ్లిపందిళ్ల అలంకరణకు రెట్టింపు ధర..

ఈ మాసంలో ముహూర్తాలు ఎక్కువగా ఉండటంతో పెళ్లిళ్ల సందడి ఎక్కువగా కనిపిస్తోంది. వివాహ వేదికలైన పెళ్లిమండపాలను అలంకరించేందుకు రకరకాల రంగుల అందమైన పుష్పాలను వినియోగిస్తుంటారు. మండపాల అలంకరణకు ప్రధానం గా కనకాంబరాలు, గులాబి, సన్న జాజి, చామంతి, జాజి, లిల్లీ పుష్పాలతోపాటు జరబరా, ఆస్పరాలను ఎక్కువగా వినియోగిస్తారు. ఒకవైపు శ్రావణ మాస పూజలు, మరోవైపు శుభకార్యాల కోలాహలం వెరసి పూల వినియోగం అధికమైంది. దీంతో బహిరంగ మార్కెట్లో పూల కొరత ఏర్పడి పెళ్లిపందిర్ల అలంకరణ ఖరీదైన వ్యవహారంగా మారింది. గతేడాది కల్యాణమండం అలంకరణ కోసం పూలకు రూ.8 వేల నుంచి రూ.10 వేలు ఖర్చయితే ఈ ఏడాది రూ.15 వేల వరకు ఖర్చవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటున్నారు.




కడుపుకోతను మిగుల్చుతున్న ర్యాగింగ్ భూతం



- ర్యాగింగ్‌కు నిన్న రిషితికేశ్వరి, నేడు సహస్ర బలి
- కోటి ఆశలతో కళాశాలలో అడుగెడుతున్న విద్యార్థులు
- కొండంత అండగా ఉండాలంటున్న తల్లిదండ్రులు, యాజమాన్యాలు
- సరదా పేరుతో ర్యాగింగ్ చేస్తే అరెస్టులు, శిక్షలు తప్పవంటున్న పోలీసులు

(కోదాడ)

తెలుగురాష్ట్రాల్లో అక్కడక్కడ జరుగుతున్న ర్యాగింగ్ భూతం అభం శుభం తెలియని విద్యార్థులను బలితీసుకుంటోంది. కోటి ఆశలతో కళాశాలలో అడుగుపెడుతున్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ర్యాగింగ్ భూతం ఆందోళకు గురిచేస్తోంది. ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా.. ఏదో ఒకచోట ర్యాగింగ్ విద్యార్థులను బలి తీసుకుంటూనే ఉంది. తల్లిదండ్రులకు కడపుకోతను మిగులుస్తూ.. కన్నీటి ధారలకు నిలయంగా మారుతుంది. రెండేళ్ల క్రితం వరంగల్ జిల్లాకు చెందిన రిషితికేశ్వరి మృతిచెందిన ఉదంతమే ఉదాహరణగా చెప్పవచ్చు. నాగార్జున యూనివర్సిటీలో జరిగిన రిషితికేశ్వరీ ఆత్మహత్య సంఘటన రెండు రాష్ట్రాలను కదలించింది. ఈ సంఘటన తల్లిదండ్రులనే కాకుండా విద్యార్థులకు కన్నీళ్లు తెప్పించింది. విద్యార్థిని ఆత్మహత్యపై ఎందుకిలా జరిగిందని ప్రతిఒక్కరూ ప్రశ్నించుకోవటమే గాక, తమ వంతుగా నిట్టూర్చారు. అలా ఎందుకు చేసిందో అని తపన పడ్డారు. ఈ ప్రశ్నలన్నింటికీ ఒకటే కారణం. అదే ర్యాగింగ్.. ఇదిలా ఉంటే ఆదివారం సంగారెడ్డి జిల్లాలో పాలిటెక్నిక్ విద్యార్థినీ సీనియర్ల ర్యాగింగ్ భరించలేక ఆత్మహత్య చేసుకుంది. ర్యాగింగ్ భూతానికి అడ్డుకట్ట వేయాలని, మేధావులు, నిపుణులు, తల్లిదండ్రులు ప్రభుత్వాలను డిమాండ్ చేస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇంజనీరింగ్, పార్మసీ, ఎంబీఏ 62 కళాశాలల్లో 18వేల మంది విద్యార్థులు ఉన్నారు.






ర్యాగింగ్ మొదలైందిలా...

దశాబ్దం కిందటే ర్యాగింగ్ నిరోధక చట్టాలను ప్రభుత్వాలు అమలులోకి తెచ్చినా.. ఏటా ర్యా గింగ్ పెనుభూతం పెరుగుతూనే ఉంది. కొత్త అభ్యర్థులను సిగ్గు, బిడియం పోగొట్టడానికి సైన్యంలో బ్రిటీష్ కాలంలోనే ర్యాగింగ్ జరుగుతుండేది. తర్వాత కాలంలో అది క్రీడారంగానికి పాకినట్లు సమాచారం. అప్పట్లో ర్యాగింగ్ అంటే కేవలం పరిచయం చేసుకుని, సరదాగా మాట్లాడేవారు. అది కాస్త క్రమేపీ విద్యారంగంలోకి వ్యాపించి వికృతరూపం దాల్చింది. దేశంలోనే వివిధ విశ్వవిద్యాలయాల్లో జాతీయస్థాయి విద్యా సంస్థల్లో కూడా ఇది ప్రవేశించింది. కాగా, తెలుగు రాష్ట్రాల్లో కూడా అనేక విద్యాసంస్థల్లో ఈ ర్యాగింగ్ శృతిమించింది.

ర్యాగింగ్ చట్టం

కళాశాలలో ర్యాగింగ్ నిరోధానికి 1997లో ప్రభుత్వం చట్టం చేసింది. విద్యాసంస్థల్లో చేపట్టాల్సిన చర్యలను సూచిస్తూ 1997ఆగస్టు 31న జీవో నెంబర్ 67ను విడుదల చేసింది. ఏ చర్య ద్వారానైనా ఒక విద్యార్థికి అవమానం లేదా భయం కలగడం, అవహేళన చేయడం, మానసిక గాయాలు చేయడాన్ని ర్యాగింగ్ అనే నేరంగా చట్టం పేర్కొంది. ఈ నేరానికి పాల్పడిన వారిపై సెక్షన్-4 ప్రకారం కేసు నమో దు చేస్తారు. ఒక విద్యార్థిని అవమానించి, అత డిని బాధిస్తే ఆరునెలల జైలు శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తారు. నేరపూర్వక బలవంతం లేదా దాడిచేస్తే నిందితుడికి ఏడాది జైలు, రూ.2 వేల జరిమానా విధిస్తారు. ఒక విద్యార్థిని అక్రమంగా నిర్బంధానికి గురిచేసి గాయపరిస్తే నిందుతుడికి రెండేళ్ల జైలు. రూ.5వేల జరిమానా విధిస్తారు. అంతేగాక ర్యాగింగ్ వల్ల విద్యార్థి మరణిస్తే, ఆ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నా... నేరస్తుడికి జీవితఖైదు లేదా పదేళ్ల జైలుశిక్ష, రూ.50వేల జరిమానా విధిస్తారు.



ఫిర్యాదు ఇలా...

ప్రాణం మీదకు తెచ్చేవి అంటే హాస్టల్ పైఅంతస్తు పిట్టగోడపై నడవమనడం, సిగరెట్, లైటర్‌తో ఒంటిని లేదా వస్త్రాలను అంటిస్తుంటే.. కత్తి, తుపాకీతో భయంపెడుతుంటే.. లైంగికంగా వేధిస్తూ ఎవరన్నా.. ర్యాగింగ్‌కు పాల్పడితే పోలీసులకే కాకుండా జిల్లా న్యాయసేవాధికార సంస్థలకు బాధితులు నేరుగా ఫిర్యాదుచేయవచ్చు.

'భిన్న పరీక్ష' నుంచి కచ్చితంగా ప్రశ్నలు

భిన్న పరీక్ష

ప్రస్తుత పోటీ పరీక్షల్లో భిన్న పరీక్ష విభాగానికి సంబంధించిన ప్రశ్నలు రెండు లేదా మూడు తప్పనిసరిగా ఉంటున్నాయి. ఎస్ఐ తదితర పరీక్షల్లో ఈ విభాగం నుంచి 8 లేదా 10 ప్రశ్నలు కచ్చితంగా వస్తున్నాయి. కాబట్టి రీజనింగ్‌లో ఈ టాపిక్ చాలా ముఖ్యమైంది.
ఈ టాపిక్‌కు సంబంధించిన ప్రశ్నల్లో నాలుగు లేదా ఐదు పదాలు/ పదాల జతలు / సంఖ్యలు/ వర్ణమాల అక్షరాల సమూహాలను ఇస్తారు. ప్రశ్న & సమాధానాలుగా ఇచ్చే ఎ, బి, సి, డిల్లో ఒకటి మినహా మిగిలినవన్నీ ఒకే లక్షణంతో ఉంటాయి. ఆ విధంగా భిన్నంగా ఉండే పదం/ పదాల జత/ సంఖ్య/ వర్ణమాల అక్షరాల సమూహాన్ని సమాధానంగా గుర్తించాలి. అంటే ఇచ్చిన ఎ, బి, సి, డిల్లో భిన్నంగా ఉన్న దానిని తొలగించాలి.
ఈ విభాగంలో మూడు మోడల్స్ ఉన్నాయి. అవి..
1. పదాలతో భిన్న పరీక్ష
2. భిన్నమైన సంఖ్యను కనుక్కోవడం
3. భిన్నమైన వర్ణమాల అక్షరాల సమూహాన్ని గుర్తించడం

మోడల్ - 1
పదాలతో భిన్న పరీక్ష

ఇందులో రెండు రకాలు ఉన్నాయి. అవి..
టైప్ 1: నాలుగు పదాలు ఇచ్చి భిన్నమైన దానిని సమాధానంగా గుర్తించమని అడుగుతారు.
టైప్ 2: నాలుగు పదాల జతలను ఇచ్చి భిన్నమైన జతను సమాధానంగా గుర్తించమని అడుగుతారు.

టైప్ 1

1. ఎ) భరతనాట్యం బి) కూచిపూడి
సి) భాంగ్రా డి) యక్షగానం
సమాధానం: **సి**
వివరణ: భాంగ్రా మినహా మిగిలినవన్నీ శాస్త్రీయ నృత్యాలు. భాంగ్రా జానపద నృత్యం.

2. ఎ) అక్టోబరు బి) నవంబరు
సి) డిసెంబరు డి) జనవరి
సమాధానం: **బి**
వివరణ: నవంబరు మినహా మిగిలిన నెలలకు నెలకు రోజులు 31. కానీ, నవంబరు నెలలో 30 రోజులు మాత్రమే ఉంటాయి.

3. ఎ) ముఖ్యమంత్రి బి) లోక్‌సభ సభ్యుడు
సి) రాజ్యసభ సభ్యుడు డి) ప్రధానమంత్రి
సమాధానం: **ఎ**
వివరణ: ముఖ్యమంత్రి మినహా మిగిలిన వ్యక్తులు కేంద్ర ప్రభుత్వానికి చెందిన వారు.

4. ఎ) కోహిమా బి) ఇంఫాల్ సి) అగర్తల డి) పట్నా
సమాధానం: **డి**
వివరణ: పట్నా మినహా మిగిలినవన్నీ వివిధ ఈశాన్య రాష్ట్రాల రాజధానులు

5. ఎ) పెల్లాగ్రా బి) బెరిబెరి సి) ఎనీమియా డి) గాయిటర్
సమాధానం: **డి**
వివరణ: గాయిటర్ మినహా మిగిలనవన్నీ విటమిన్ లోపంతో వస్తాయి. కానీ, గాయిటర్ వ్యాధి మాత్రం అయోడిన్ లోపంతో వస్తుంది.

6. ఎ) బ్యాడ్మింటన్ బి) చెస్ సి) క్యారమ్స్ డి) బిలియర్డ్స్
సమాధానం: **ఎ**
వివరణ: బ్యాడ్మింటన్ తప్ప మిగిలినవి ఇండోర్ గేమ్స్

7. ఎ) మే బి) జూన్ సి) జూలై డి) ఆగస్టు
సమాధానం: **బి**
వివరణ: జూన్ మినహా మిగిలిన అన్ని నెలలకు నెలకు 31 రోజులు ఉంటాయి.

8. ఎ) నైల్ బి) ఓల్గా సి) నయాగరా డి) అమెజాన్
సమాధానం: **సి**
వివరణ: నయాగరా మినహా మిగిలినవన్నీ నదుల పేర్లు. నయాగరా అనేది జలపాతం.

9. ఎ) గుండె బి) నేత్రం సి) చెవి డి) కాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె తప్ప మిగిలినవి జతగా ఉంటాయి.

10. ఎ) నియాసిన్ బి) ట్రిప్సిన్
సి) థయామిన్ డి) రైబోఫ్లోవిన్
సమాధానం: **ఎ**



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

వివరణ: ట్రిప్సిన్ మినహా మిగిలినవన్నీ విటమిన్ పేర్లు. ట్రిప్సిన్ అనేది ఎంజైమ్.

11. ఎ) బంతి బి) చేమంతి సి) తామర డి) గులాబి
సమాధానం: **సి**
వివరణ: తామర మినహా మిగిలిన పువ్వులన్నీ భూమి మీద పెరుగుతాయి. తామర నీటిలో పెరుగుతుంది.

12. ఎ) పోలెండ్ బి) గ్రీస్ సి) స్పెయిన్ డి) కొరియా
సమాధానం: **డి**
వివరణ: కొరియా మినహా మిగిలిన దేశాలు యూరప్ ఖండంలోనివి. కానీ, కొరియా ఆసియా ఖండానికి సంబంధించిన దేశం.

13. ఎ) చెన్నై బి) హైదరాబాద్ సి) బెంగళూరు డి) లక్నో
సమాధానం: **డి**
వివరణ: లక్నో మినహా మిగిలినవన్నీ వివిధ దక్షిణ భారత రాష్ట్రాల రాజధానులు. లక్నో మాత్రం ఉత్తర భారతంలోని రాష్ట్రానికి సంబంధించిన రాజధాని.

14. ఎ) కివి బి) గద్ద సి) పెంగ్విన్ డి) ఆస్ట్రిచ్
సమాధానం: **బి**
వివరణ: గద్ద మినహా మిగిలిన పక్షులు ఎగరలేనివి. గద్ద ఎగిరే పక్షి.

15. ఎ) గోధుమ బి) ఆవాలు సి) వేరుశనగ డి) వరి
సమాధానం: **డి**
వివరణ: వరి మినహా మిగిలినవన్నీ రబీ పంటలు. వరి ఖరీఫ్ పంట

16. ఎ) బైకాల్ బి) ఢాల్ సి) చిలక డి) థార్
సమాధానం: **డి**
వివరణ: థార్ మినహా మిగిలినవన్నీ వివిధ సరస్సుల పేర్లు. థార్ అనేది ఎడారి.

17. ఎ) కోణార్క్ బి) మధురై సి) ఎల్లోరా డి) దిల్వారా
సమాధానం: **సి**
వివరణ: ఎల్లోరా మినహా మిగిలివన్నీ ప్రసిద్ధ దేవాలయాలు ఉన్న ప్రదేశాలు. ఎల్లోరా ప్రసిద్ధ గుహలు ఉన్న ప్రదేశం

18. ఎ) రుగ్వేదం బి) ఆయుర్వేదం
సి) సామవేదం డి) యజుర్వేదం
సమాధానం: **బి**
వివరణ: ఆయుర్వేదం మినహా మిగిలినవి వేదాలు. అయుర్వేదం అనేది వైద్య శాస్త్రం.

19. ఎ) గ్రానైట్ బి) లిగ్నైట్ సి) ఆంత్రసైట్ డి) బిటూమినస్
సమాధానం: **ఎ**
వివరణ: గ్రానైట్ మినహా మిగిలినవి బొగ్గు రూపాంతరాలు. గ్రానైట్ అనేది విలువైన రాయి.

20. ఎ) సంతాల్స్ బి) ఖోండ్స్ సి) అబోర్స్ డి) డోగ్రి
సమాధానం: **డి**
వివరణ: డోగ్రి మినహా మిగిలినవన్నీ వివిధ గిరిజన జాతులు. డోగ్రి అనేది ఒక భాష.

21. ఎ) కాలువ బి) వంతెన సి) ప్రవాహం డి) సెలయేరు
సమాధానం: **బి**
వివరణ: వంతెన మినహా మిగిలినవి నీటితో ఉంటాయి.

22. ఎ) నేపాల్ బి) టోక్యో సి) కాబూల్ డి) బీజింగ్
సమాధానం: **ఎ**
వివరణ: నేపాల్ మినహా మిగిలినవి వివిధ దేశాల రాజధానులు. నేపాల్ అనేది ఒక దేశం.

23. ఎ) మహావీరుడు బి) గౌతమబుద్ధుడు
సి) మహాత్మాగాంధీ డి) గురునానక్
సమాధానం: **సి**
వివరణ: మహాత్మాగాంధీ మినహా మిగిలిన వారు ప్రసిద్ధ మతాల స్థాపకులు.

24. ఎ) రాజీవ్‌గాంధీ బి) జవహర్‌లాల్ నెహ్రూ
సి) చరణ్ సింగ్ డి) బాబూ రాజేంద్రప్రసాద్
సమాధానం: **డి**
వివరణ: బాబూ రాజేంద్రప్రసాద్ మినహా మిగిలినవారు ప్రధానమంత్రులు. బాబూ రాజేంద్ర ప్రసాద్ రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించారు.

25. ఎ) పాదరసం బి) ఆక్సిజన్
సి) మెగ్నీషియం డి) సోడియం
సమాధానం: **ఎ**
వివరణ: నాలుగూ మూలకాలే. కానీ, పాదరసం ద్రవరూప మూలకం.

26. ఎ) కలం బి) నల్లబల్ల సి) కాగితం డి) పలక
సమాధానం: **ఎ**
వివరణ: కలం మినహా మిగిలిన వాటిపై వివిధ వస్తువులతో రాయవచ్చు. కలం మాత్రం రాయడానికి ఉపయోగించేది.

27. ఎ) గారో బి) ఖాశీ సి) కాంగ్రా డి) జెంతియా
సమాధానం: **సి**
వివరణ: కాంగ్రా మినహా మిగిలినవి కొండలు. కాని, కాంగ్రా లోయ.

28. ఎ) జూన్ బి) సెప్టెంబరు సి) నవంబరు డి) ఆగస్టు
సమాధానం: **డి**
వివరణ: ఆగస్టు మినహా మిగిలిన నెలలకు నెలకు 30 రోజులు ఉంటాయి. ఆగస్టు నెలకు మాత్రం 31 రోజులు ఉంటాయి.

29. ఎ) మార్చి బి) జూలై సి) ఆగస్టు డి) మే
సమాధానం: **సి**
వివరణ: అన్ని నెలలకు 31 రోజులు ఉన్నాయి. మార్చి 3వ నెల, జూలై 7వ నెల, మే 5వ నెల అంటే మార్చి, మే, జూలై బేసి నెలలు. ఆగస్టు అనేది 8వ నెల అంటే సరి సంఖ్యకు సంబంధించిన నెల.

30. ఎ) నారింజ బి) పసుపు సి) ఆకుపచ్చ డి) గులాబి
సమాధానం: **డి**
వివరణ: గులాబీ మినహా మిగిలినవి ఇంద్రధనస్సు రంగుల్లో ఉంటాయి.

31. ఎ) న్యూటన్ బి) మార్కోని సి) బీతావన్ డి) ఫారడే
సమాధానం: **సి**
వివరణ: బీతావన్ మినహా మిగిలిన వ్యక్తులు శాస్త్రవేత్తలు.

32. ఎ) క్యారట్ బి) అల్లం
సి) బీట్‌రూట్ డి) ఆనపకాయ
సమాధానం: **డి**
వివరణ: ఆనపకాయ మినహా మిగిలిన కూరగాయలు భూమి నుంచి వస్తాయి.

33. ఎ) గుండె బి) చెవి సి) ముక్కు డి) నేత్రాలు
సమాధానం: **ఎ**
వివరణ: గుండె మినహా మిగిలినవి జ్ఞానేంద్రియాలు.

34. ఎ) బిందుసారుడు బి) బింబిసారుడు
సి) అశోకుడు డి) సంప్రాప్తి
సమాధానం: **బి**
వివరణ: బింబిసారుడు మినహా మిగిలిన వ్యక్తులు మౌర్య వంశానికి చెందిన వారు. బింబిసారుడు హర్యంక వంశానికి వ్యక్తి.

35. ఎ) దాద్రానగర్ హవేలి
బి) అండమాన్ నికోబార్ దీవులు సి) పాండిచ్చేరి
డి) జార్ఖండ్
సమాధానం: **డి**
వివరణ: జార్ఖండ్ మినహా మిగిలినవి కేంద్ర పాలిత ప్రాంతాలు. జార్ఖండ్ అనేది రాష్ట్రం పేరు.

36. ఎ) బుల్లి బి) కార్నర్ సి) బంకర్ డి) డ్రిబుల్
సమాధానం: **సి**
వివరణ: బంకర్ మినహా మిగిలిన పదాలు హాకీ క్రీడకు సంబంధించినవి.

37. ఎ) బీర్బల్ బి) ఫైజ్ అహ్మద్
సి) అబుల్ ఫజిల్ డి) తాన్‌సేన్
సమాధానం: **బి**
వివరణ: ఫైజ్ అహ్మద్ మినహా మిగిలిన వ్యక్తులు అక్బరు ఆస్థానానికి చెందిన వారు.

38. ఎ) ఆసియా బి) అర్జెంటీనా సి) ఆఫ్రికా డి) ఆస్ట్రేలియా
సమాధానం: **బి**
వివరణ: అర్జెంటీనా మినహా మిగిలినవి ఖండాల పేర్లు

39. ఎ) మెరీనా బి) జెర్సోప్పా సి) విక్టోరియా డి) ఏంజెల్
సమాధానం: **ఎ**
వివరణ: మెరీనా మినహా మిగిలినవి జలపాతాలు. మెరీనా అనేది ఒక బీచ్.

JOBS ఉద్యోగాలు

సిడాక్

నొయిడాలోని సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సిడాక్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 67
ప్రాజెక్ట్ మేనేజర్ **ఖాళీలు**: 2
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. డిగ్రీతో పదకొండేళ్లు/ పీజీతో ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 50 ఏళ్లు మించరాదు
ప్రాజెక్ట్ ఇంజనీర్ **ఖాళీలు:** 65
అర్హత: బిఇ/ బిటెక్/ ఎంఇ/ ఎంటెక్ (కంప్యూటర్ సైన్స్/ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్)/ ఎంసిఏ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం మూడు నుంచి ఏడేళ్ల అనుభవం ఉండాలి
వయసు: 37 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 23
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొన్న తరవా త హార్డు కాపీని నిర్దేశిత చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:సెప్టెంబరు 18
